/manamnews
www.manamnews.com

# మనం

జనం కోసం అక్షర యజ్ఞం..

తిరుపతి
గురువారం
07-09-2023
వెల. రూ.5
• సంపుటి : 7 • సంచిక : 244
పేజీలు : 8

AMARAVATHI | TIRUPATI | KURNOOL | ELURU | VISHAKAPATNAM | ANANTHAPURAM | KADAPA | HYDERABAD | KARIMNAGAR | NIZAMABAD | NALGONDA | MAHABUBNAGAR | WARANGAL | KHAMMAM


శ్రావణ మాసం, గురువారం, తిథి : అష్టమి మ.04.14 వరకు, నక్షత్రం: రోహిణి, ఉ:10.25 వరకు, వర్జ్యం: మ.04.25-06.08 వరకు, దుర్ముహూర్తం: ఉ.10.11-11.00 వరకు, రాహుకాలం: మ.01.46-03.18 వరకు



## చరిత్రలోకి వెళ్లొద్దు..

రాజ్యాంగం ప్రకారం వాస్తవాలకు కట్టుబడి ఉండండి

సమస్య యొక్క సమకాలిక పరిస్థితుల గురించి మాట్లాడండి

ఉదయనిధి 'సనాతన' వ్యాఖ్యలపై స్పందించిన ప్రధాని మోడీ..

**న్యూఢిల్లీ, సెప్టెంబర్ 6 :** తమిళనాడు మంత్రి, సీఎం స్టాలిన్ కొడుకు ఉదయనిధి స్టాలిన్ 'సనాతన ధర్మం'పై చేసిన వ్యాఖ్యలు దేశవ్యాప్తంగా వివాదాస్పదం అయ్యాయి. ముఖ్యంగా బీజేపీ డీఎంకే పార్టీని, ఇండియా ..మిగతా 2లో

## జమిలి కమిటీలో సభ్యత్వం అందుకేనా?

మోడీ లిస్టులో చేరిన ఆజాద్

కాంగ్రెస్‌కు నష్టం చేసిన నేతల్లో ముందున్న ఆజాద్

ఆజాద్ ఇప్పుడు కాంగ్రెస్ నాయకత్వాన్ని విమర్శించి, ప్రధానమంత్రి నరేంద్ర మోదీని ప్రశంసించడంలో మర్మం ఇదేనని చెప్పుకుంటున్నారు



**న్యూఢిల్లీ, సెప్టెంబర్ 6 :** యూపీఏ అధికారం కోల్పోయి, నరేంద్ర మోదీ ప్రధానమంత్రి అయిన తర్వాత నుంచే గులాంనబీ ఆజాద్ కోవర్టు పాత్ర పోషించారన్న విమర్శలు ఉన్నాయి. మోదీ వ్యూహంలో చిక్కుకున్న ఆజాద్ ఇప్పుడు మెల్లగా ప్రాంతీయ పార్టీ పెట్టి కాశ్మీర్ సీఎం కావాలని కలలు కంటున్నారు. అందుకేనేమో ఆయనను జమిలి ఎన్నికల కమిటీలో సభ్యుడిగా కూడా చేర్చారు. మోడీకి విశ్వాసపాత్రుడిగా మారడంతో ఆయనకు పదవి దక్కింది. గతంలో రాజ్యసభలో మోడీ సర్కార్‌ను ప్రభుత్వాన్ని ఇరుకునపెట్టే అవకాశాలు ఎన్నో సందర్భాల్లో వచ్చిన ప్పటికీ రాజ్యసభలో పార్టీ నాయకుడిగా ఉన్న ఆజాద్ అడ్డుకున్నట్లు ఇప్పుడు కాంగ్రెస్ నేతలు లెక్కలు వేస్తున్నారు. ఆజాద్ ఇప్పుడు కాంగ్రెస్ నాయకత్వాన్ని విమర్శించి, ప్రధానమంత్రి నరేంద్ర మోదీని ..మిగతా 2లో



## భారత్‌తో విభేదాలు పక్కన పెట్టండి

చైనాకు అమెరికా కీలక సూచన

జీ20 సమావేశాలకు అధ్యక్షుడు జిన్‌పింగ్ వెళ్లడం లేదని చైనా స్పష్టం

సమావేశాలకు హాజరు కానున్న చైనా ప్రధాని 2



## యూరప్ టూర్‌కు రాహుల్

యూరోపియన్ యూనియన్ లాయర్లు, విద్యార్థులు, ప్రవాస భారతీయులతో రాహుల్ సమావేశం

వారం పాటు పర్యటించనున్న కాంగ్రెస్ నేత 2



## రూ.12వేల కోట్ల నష్టం..

కొండచరియలు విరిగిపడటం, ఆకస్మిక వరదలతో భారీ ఆస్తి, ప్రాణ నష్టం

'హిమాచల్' విపత్తును జాతీయ విపత్తుగా ప్రకటించాలి: స్పీకర్ 2

### మంచిమాట

మనకోసం ఏడ్చేవారు ఉంటే మన అదృష్టంగా భావించాలి.
మనల్ని చూసి ఏడ్చే వాళ్ళుంటే వారిలో లేని మంచితనం మనలో ఉందని సంతోషించాలి.

శుభోదయం

# తగ్గేదే లే!



నిప్పులా బతికిన నాపైనే తప్పుడు కేసులు

ప్రజాసమస్యలపై మాట్లాడితే రౌడీలతో దాడులు

నాపై హత్యాయత్నానికి వైసీపీ నాయకులు

వైసీపీ నేతలు దాడులకు పాల్పడుతున్నా పోలీసులు ప్రేక్షకపాత్ర పోషించారు

నన్ను ఎప్పుడైనా అరెస్టు చేయొచ్చు

టీడీపీ అధినేత చంద్రబాబు

**అనంతపురం, సెప్టెంబర్ 6 (మనం న్యూస్):** నిప్పులా బతికిన తనపైనే తప్పుడు కేసులు పెడుతున్నారంటూ వైసీపీ ప్రభుత్వంపై టీడీపీ అధినేత చంద్రబాబు మండిపడ్డారు. జగన్ అరాచక పాలన అంతం కోసం ఇంటికొకరు తనతో పాటు ముందుకు రావాలని పిలుపునిచ్చారు. ఒకటి, రెండు రోజుల్లో తనను అరెస్ట్ చేసే అవకాశం ఉందని చెప్పారు. తనపై కూడా దాడి చేస్తారని అన్నారు. ఎన్ని చేసినా వెనక్కి తగ్గే ప్రసక్తే లేదని చెప్పారు. మహాభారతం, రామాయణంలో ధర్మం గెలిచినట్టు చివరకు మనమే గెలుస్తామని అన్నారు. గతంలో ఎప్పుడూ రాని మెజార్టీ ఈ ఎన్నికల్లో వస్తుందని ధీమా వ్యక్తం చేశారు. అనంతపురం జిల్లా రాయదుర్గంలో పల్లె ప్రగతి కోసం ప్రజావేదిక కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ ఈ వ్యాఖ్యలు చేశారు. రైతులకు కూడా చెప్పకుండా భూముల్లో కాలువలు తవ్వుతున్నారని.. తప్పులను ప్రశ్నిస్తే దాడులకు పాల్పడుతున్నారని ఆరోపించారు. వైసీపీ పాలనలో ఒక్క అభివృద్ధి పని అయినా చేశారా? అని ప్రశ్నించారు. రాష్ట్రంలో అరాచకపాలన సాగుతోందని అంగళ్లు, పుంగనూరులో వైసీపీ నాయకులు నాపై హత్యాయత్నానికి పాల్పడ్డారన్నారు. హత్యాయత్నం చేసి తిరిగి తనపైనే కేసులు పెట్టారని.. నేను చెబితేనే దాడులు చేసినట్లు ఒత్తిడి చేస్తూ స్టేట్మెంట్ రాయిస్తున్నారని ఆరోపించారు. ఎన్ఎస్‌జీ భద్రత ఉన్న నాపై వైసీపీ నేతలు రాళ్లదాడి చేశారన్నారు. నాపై వైసీపీ నేతలు దాడులకు పాల్పడుతున్నా పోలీసులు ప్రేక్షకపాత్ర పోషించారని విమర్శించారు. కుప్పంలో పోటీ చేసేది నేను అని చెప్పుకోవాలా? ప్రజాసమస్యలపై మాట్లాడితే రౌడీలతో దాడులు చేస్తున్నారని.. వేకాను హత్య చేసి మరుసటి రోజు నారాసుర రక్త చరిత్ర అని రాస్తారని మండిపడ్డారు. అనేక రకాలుగా అపవాదులు వేశారు.. రివర్స్‌లో కేసులు పెడుతున్నారు యువగళంకు వచ్చి దాడులు చేసి.. వాళ్లపైనే కేసులు పెడుతున్నారని విమర్శించారు. రివర్స్ టెండరింగ్ ..మిగతా 2లో



## తప్పుడు నోటీసులతో వైసీపీ కుట్ర

చంద్రబాబు అవినీతి పరుడు కాలేదు

వైసీపీ తీరుపై మండిపడ్డ బోండా ఉమ 2

## చంద్రబాబును కేంద్రం అరెస్టు చేసే అవకాశమే లేదు

బీజేపీ నేత సత్యకుమార్

## ఎజెండా లేకుండా సమావేశాలు



పార్లమెంట్ ఎజెండా ఏమిటో చెప్పండి

మేము ప్రజా సమస్యలపై చర్చించాలనుకున్నాం

మాకు ఆయా సమస్యలపై చర్చకు అవకాశం కావాలి

ప్రత్యేక సమావేశాలపై మోడీకి సోనియా లేఖ

కొత్త పార్లమెంట్‌లో ప్రత్యేక సమావేశాలు

ఏర్పాట్లు చేస్తున్న అధికారులు

18 నుంచి 22 వరకు ఐదురోజుల పాటు పార్లమెంట్ ప్రత్యేక సమావేశాలు

వివరాలు.. 2లో

## అతిథులకు ఏ లోటూ రాకుండా చూసుకోండి

ప్రధాని మోదీ

రెండు రోజుల సదస్సుకు ప్రపంచవ్యాప్తంగా 40 మంది ముఖ్య నేతలు



2



## నేతాజీ మనవడు బీజేపీకి రాజీనామా

నేతాజీ సిద్ధాంతాలను నేటి తరానికి అందజేయాలని భావించా

పార్టీ హైకమాండ్ కూడా హామీ ఇచ్చింది

పార్టీ నుంచి నాకు సహకారం లభించట్లేదు

చంద్ర కుమార్ బోస్

**కోల్‌కతా, సెప్టెంబర్ 6 :** స్వాతంత్ర్య ఉద్యమకారుడు నేతాజీ సుభాష్ చంద్రబోస్ మనవడు, బెంగాల్ బీజేపీ మాజీ ఉపాధ్యక్షుడు చంద్ర కుమార్ బోస్ బీజేపీను వీడారు. పార్టీ సభ్యత్వానికి రాజీనామా చేస్తున్నట్లు బుధవారం ప్రకటించారు. నేతాజీ దార్శనికతను ప్రచారం చేస్తామన్న హామీని కాషాయ పార్టీ నిలబెట్టుకోలేదని, అందుకే బీజేపీ నుంచి వైదొలుగుతున్నట్లు చంద్ర కుమార్ బోస్ తెలిపారు. ఈ మేరకు బీజేపీ జాతీయాధ్యక్షుడు జేపీ నడ్డాకు చంద్ర కుమార్ బోస్ తన రాజీనామా లేఖను పంపారు. 'బీజేపీ వేదికగా నేతాజీ సోదరుల (సుభాష్, శరత్ చంద్రబోస్) సిద్ధాంతాలను నేటి తరానికి అందజేయాలని నేను భావించాను. ఇందుకు గతంలో పార్టీ హైకమాండ్ కూడా హామీ ఇచ్చింది. అయితే, ఈ లక్ష్యాలను చేరుకోవడంలో జాతీయ, రాష్ట్ర స్థాయిలో పార్టీ నుంచి నాకు సహకారం లభించట్లేదు. నా ప్రతిపాదనలను ..మిగతా 2లో



## తూచ్.. అలా అనలేదు

మంత్రి ఆదిమూలపు సురేష్ వివరణ

**అమరావతి,సెప్టెంబర్ 6 (మనం న్యూస్):** గురుపూజోత్సవం సందర్భంగా ఒంగోలులో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పురపాలక శాఖ మంత్రి ఆదిమూలపు సురేష్ చేసిన వ్యాఖ్యలు రాష్ట్ర వ్యాప్తంగా ఉపాధ్యాయ వర్గాల్లో తీవ్ర దుమారం ..మిగతా 2లో

## మంత్రి క్షమాపణలు చెప్పాలి

గురువులను అవమానించిన మంత్రి సురేశ్

గురువులను అగౌరవ పరుస్తూ చేసిన వ్యాఖ్యలు వెనక్కి తీసుకోవాలి

మాజీ మంత్రి గంటా శ్రీనివాసరావు



**విశాఖపట్నం, సెప్టెంబర్ 6 (మనం న్యూస్):** గురువుల కన్నా గూగుల్ మిన్న అంటూ మంత్రి ఆదిమూలపు సురేష్ చేసిన వ్యాఖ్యలపై మాజీ మంత్రి గంటా శ్రీనివాసరావు ట్విట్టర్ వేదికగా ఆగ్రహం వ్యక్తం చేశారు. 'గూగుల్ మిన్న.. గురువులు సున్నా.. ఇదేమి సన్మానం మంత్రి గారు. గురుపూజోత్సవం రోజున గురువును పూచికపుల్లతో సమానంగా తీసి పడేశారు. ఈ ప్రపంచంలో ఉపాధ్యాయునికి ఏది ప్రత్యామ్నాయం కాదన్న సంగతి తెలుసుకోండి.. గూగుల్‌కు కంటెంట్‌ను అందించేది కూడా ఒక గురువు అనే సంగతి గమనించండి మంత్రి గారు. సాంకేతికంగా ఎంతో అభివృద్ధి చెందిన ప్రపంచ దేశాల్లో ఎక్కడ కూడా గూగుల్ చదువులు లేవు.. ..మిగతా 2లో

## మూడ్రోజులు భారీ వర్షాలు

వాతావరణ శాఖ అలర్ట్..



**అమరావతి, సెప్టెంబర్ 6 (మనం న్యూస్):** రాష్ట్ర వ్యాప్తంగా వర్షాలు కురుస్తున్నాయి. బంగాళాఖాతంలో దక్షిణ ఒడిశా, ఉత్తరాంధ్ర తీరాల వద్ద గల అల్పపీడనం ఈ రోజు బలహీనపడిందని వాతావరణ శాఖ వెల్లడించింది. దాని అనుబంధ ఉపరితల ఆవర్తనం దక్షిణ అంతర్గత ఒడిస్సా, సరిహద్దు ప్రాంతాల్లో సగటు సముద్ర మట్టం నుంచి 7.6 కి.మీ ఎత్తు వరకు విస్తరించి.. నైరుతి వైపు వంగి ఉందని వాతావరణ శాఖ తెలిపింది. మరోవైపు వాయవ్య బంగాళాఖాతం నుంచి తెలంగాణ వరకూ ఒక ద్రోణి కొనసాగుతుందని ..మిగతా 2లో




## భక్తుల్లో ఆత్మస్థైర్యం నింపడానికే చేతికర్రలు

అలిపిరిలో భక్తులకు చేతికర్రల పంపిణీ ప్రారంభం

తిరుమల నడకదారిలో రక్షణ చర్యలు..

టీటీడీ ఛైర్మన్ భూమన కరుణాకర్‌రెడ్డి 4

## రూ.12వేల కోట్ల నష్టం..

శిమ్లా, సెప్టెంబర్ 6 : ఇటీవల కురిసిన భారీ వర్షాలకు హిమాచల్‌ప్రదేశ్ అతలాకుతలమైంది. కొండచరియలు విరిగిపడటం, ఆకస్మిక వరదలతో భారీ ఆస్తి, ప్రాణ నష్టం సంభవించాయి. ఈ విపత్తును తలచుకొని ఇప్పటికీ అక్కడి ప్రజలు వణికిపోతున్నారు. భారీ వర్షాల కారణంగా తమ రాష్ట్రంలో నెలకొన్న విపత్తును జాతీయ విపత్తుగా ప్రకటించాలని హిమాచల్‌ప్రదేశ్ అసెంబ్లీ స్పీకర్ కుల్దీప్ సింగ్ పఠానియా కేంద్రాన్ని కోరారు. బిలాస్‌పూర్ జిల్లాలో భారీ వర్షాలతో వాటిల్లిన నష్టం, సహాయక చర్యలపై ఆయన సమీక్షించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. హిమాచల్‌ప్రదేశ్‌లో ఈ సీజన్లో కురిసిన భారీ వర్షాల కారణంగా రూ.12వేల కోట్ల ఆస్తినష్టంతో పాటు 400 మందికి పైగా మృతిచెందినట్టు తెలిపారు. ఈ విపత్తును జాతీయ విపత్తుగా ప్రకటించాలని కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు. మరోవైపు, బిలాస్‌పూర్ జిల్లాలో రోడ్లు, తాగునీరు, విద్యుత్ ప్రాజెక్టులు, వ్యవసాయం, హార్టీకల్చర్ తదితర శాఖలకు దాదాపు రూ.215 కోట్ల మేర నష్టం వాటిల్లిందని తెలిపారు. జిల్లాలో ధ్వంసమైన రహదారులకు యుద్ధప్రాతిపదికన పునరుద్ధణ పనులు కొనసాగుతున్నాయన్నారు.

## యూరప్ టూర్‌కు రాహుల్

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 6 : ఢిల్లీలో మరో మూడు రోజుల్లో జీ20 దేశాధినేతల శిఖరాగ్ర సమావేశం జరుగుతున్న వేళ.. కాంగ్రెస్ అగ్ర నేత, ఎంపీ రాహుల్ గాంధీ విదేశీ పర్యటనకు వెళ్లారు. వారం రోజులపాటు యూరప్‌లో పర్యటించనున్నారు. ఈ మేరకు మంగళవారం రాత్రి రాహుల్ యూరప్ పర్యటనకు బయలుదేరి వెళ్లినట్లు సంబంధిత వర్గాలు వెల్లడించాయి. ఈ పర్యటనలో భాగంగా రాహుల్ యూరోపియన్ యూనియన్ లాయర్లు, విద్యార్థులు, ప్రవాస భారతీయులతో సమావేశమవుతారని వర్గాలు తెలిపాయి. సెప్టెంబరు 7న బ్రస్సెల్స్, హేగ్‌లో ఈయూ న్యాయవాదుల బృందంతో భేటీ అవుతారు. సెప్టెంబర్ 8వ తేదీన పారిస్‌లోని ఓ విశ్వవిద్యాలయంలో విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగిస్తారు. సెప్టెంబర్ 9న పారిస్‌లో జరిగే లేబర్ యూనియన్ ఆఫ్ ఫ్రాన్స్ సమావేశంలో కూడా రాహుల్ పాల్గొననున్నారు. ఆ తర్వాత నార్వేను సందర్శిస్తారు. సెప్టెంబర్ 10న ఓస్లోలో జరిగే డయాస్పోరా కార్యక్రమంలో ప్రసంగించ నున్నారు. ఆ తర్వాత సెప్టెంబర్ 11వ తేదీన తన పర్యటనను ముగించుకొని రాహుల్ స్వదేశానికి తిరిగి వస్తారని వారు వెల్లడించారు. మరోవైపు సెప్టెంబర్ 9,10 తేదీల్లో ఢిల్లీలో జీ20 లీడర్స్ సమ్మిట్ జరగనున్న విషయం తెలిసిందే. ఈ సమ్మిట్‌కు అమెరికా అధ్యక్షుడు జో బైడెన్ సహా పలు దేశాధినేతలు స్వయంగా హాజరుకాబోతున్నారు.

## చరిత్రలోకి వెళ్లొద్దు..

(మొదటిపేజీ తరువాయి)

కూటమిని టార్గెట్ చేస్తూ విమర్శలు గుప్పిస్తోంది. కేంద్ర హోం మంత్రి అమిత్ షా మాట్లాడుతూ.. ఇండియా కూటమి హిందూమతాన్ని ద్వేషిస్తోందని, ఓటు బ్యాంకు, బుజ్జగింపు రాజకీయాలకు పాల్పడుతోందని విమర్శించారు. మరోవైపు కాంగ్రెస్ తాము అన్ని మతాలను సమానం చూస్తామని ప్రకటించింది. ఇదిలా ఉంటే ఉదయనిధి వ్యాఖ్యలపై ప్రధాని నరేంద్రమోడీ స్పందించినట్లు తెలుస్తోంది. సనాతన ధర్మంపై చేసిన వ్యాఖ్యలు సరైన సమాధానం చెప్పాలని బుధవారం అన్నారు. న్యూఢిల్లీలో జీ20 సదస్సుకు ముందు జరిగిన మంత్ర మండలి సమావేశంలో ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. 'చరిత్రలోకి వెళ్లవద్దు, కానీ రాజ్యాంగం ప్రకారం వాస్తవాలకు కట్టుబడి ఉండండి. సమస్య యొక్క సమకాలిక పరిస్థితుల గురించి మాట్లాడండి' అని ప్రధాని అన్నారు. ఇండియా వర్సెస్ భారత్ వివాదంపై వ్యాఖ్యానించవద్దని మంత్రులకు ప్రధాని సలహా ఇచ్చారు. తగిన వ్యక్తి మాత్రమే ఈ విషయంపై మాట్లాడాలన్నారు. తమిళనాడు మంత్రి, డీఎంకే నేత ఉదయనిధి స్టాలిన్ మాట్లాడుతూ.. సనాతన ధర్మం డెంగీ, మలేరియా వంటిదని దాన్ని నిర్మూలించాలని వివాదాస్పద వ్యాఖ్యలు చేశారు. దీనిపై వివాదం చెలరేగింది. అయితే తన వ్యాఖ్యలను బీజేపీ వక్రీకరిస్తోందని ఆయన విమర్శించారు. తన వాదనలకు కట్టుబడి ఉన్నట్లు ప్రకటించారు. సనాతన ధర్మం అనుసరించే వ్యక్తులపై హింసకు తాను పిలుపునివ్వలేదని అన్నారు. ఇదిలా ఉంటే ఈ వ్యాఖ్యలపై బీజేపీ మాట్లాడుతూ.. ఉదయనిధి క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేసింది. అతడిని హిట్లర్‌తో పోల్చింది. కాంగ్రెస్ తన వైఖరి చెప్పాలంటూ డిమాండ్ చేసింది.

## నేతాజీ మనవడు బీజేపీకి రాజీనామా

(మొదటిపేజీ తరువాయి)

పట్టించుకోవడం లేదు' అని ఆయన తన రాజీనామా లేఖలో పేర్కొన్నారు. అయితే, ఈ లేఖపై బెంగాల్ రాష్ట్ర బీజేపీ అధికార ప్రతినిధి శామిక్ భట్టాచార్య స్పందించారు. చాలా కాలంగా ఆయన పార్టీతో టచ్‌లో లేరని తెలిపారు. చంద్ర కుమార్ బోస్ 2016లో బీజేపీ చేరారు. ఆ ఏడాది జరిగిన బెంగాల్ అసెంబ్లీ ఎన్నికల్లో కాషాయ టికెట్‌పై పోటీ చేసి ఓటమిపాలయ్యారు. ఆ తర్వాత 2019 లోక్సభ ఎన్నికల్లోనూ పోటీ చేసి ఓడిపోయారు. పార్టీలో చేరిన తర్వాత ఆయనను బెంగాల్ బీజేపీ ఉపాధ్యక్షుడిగా నియమించారు. అయితే, 2020లో పార్టీ పునర్వ్యవస్థీకరణలో భాగంగా చంద్ర కుమార్ను ఆ పదవి నుంచి తప్పించారు. ఇదిలా ఉండగా.. చంద్ర కుమార్ గతంలో పలుమార్లు సొంత పార్టీని వ్యతిరేకిస్తూ వార్తల్లో నిలిచారు. పౌరసత్వ సవరణ చట్టం(సీఏఏ)పై పార్టీ విధానానికి వ్యతిరేకంగా 2019లో బహిరంగంగానే తన నిరసన వ్యక్తం చేశారు. ప్రజాస్వామ్య దేశంలో ఏ చట్టాన్నీ ప్రజలపై బలవంతంగా రుద్ద కూడదని వ్యాఖ్యానించారు. చట్టసభల్లో ఆధిక్యం ఉన్నంత మాత్రాన భయపెట్టే రాజకీయ ధోరణిని అవలంబించొద్దని హితవు పలికారు.

## ఇంగ్లీషు పేరు చెప్పి తెలుగును అగౌరవ పరచవద్దంటూ హితవు

- సంస్కృతి, సాంప్రదాయం తెలుగు సాహిత్యంలో నిక్షిప్తమై ఉన్నాయి : పురంధేశ్వరి

విజయవాడ, సెప్టెంబర్ 6 (మనం న్యూస్): తెలుగు భాష త్రిలింగం అనే పదం నుంచీ వచ్చిందన్నారు బిజెపి రాష్ట్ర అధ్యక్షురాలు శ్రీమతి దగ్గుబాటి పురంధేశ్వరి. దక్షిణ ఆసియాలో 24 ద్రవిడ భాషల్లో అత్యధికంగా వినియోగించిన భాష తెలుగు అని గుర్తు చేసారు. మాతృ భాషా మహాసభలో ముఖ్య అతిథిగా హాజరైన ఆమె ఉపాధ్యాయ దినోత్సవం రోజున మాతృభాషా సభ ఏర్పాటు చేయడం గొప్ప విషయమని అన్నారు. తెలుగుతెలుగు అంతరించిపోయే దశలో ఉందనే ఆందోళన కలుగుతోందన్న ఆమె సంస్కృతి, సాంప్రదాయం తెలుగు సాహిత్యంలో నిక్షిప్తమై ఉన్నాయని చెప్పారు. తన తండ్రి మాజీ ముఖ్యమంత్రి ఎన్టీఆర్ తమకు ఒక మాస్టర్ ను పెట్టి తెలుగు నేర్పించారంటే ఆ భాషకు ఉన్న గొప్పతనం అర్థమౌతుందని అన్నారు. ఇంగ్లీషు పేరు చెప్పి తెలుగును అగౌరవ పరచవద్దని హితవు పలికారు. తెలుగు భాష ఔన్నత్యాన్ని ఈ సందర్భంగా ఆమె వివరించారు.

# ఎజెండా లేకుండా సమావేశాలు




న్యూఢిల్లీ, సెప్టెంబర్ 6 : పార్లమెంట్ ప్రత్యేక సమావేశాల అజెండా ఏంటో స్పష్టంగా చెప్పాలని కోరుతూ కాంగ్రెస్ సీనియర్ నేత సోనియా గాంధీ ప్రధాని నరేంద్ర మోదీకి లేఖ రాశారు. అజెండా ఏమిటో చెప్పకుండా సమావేశాలు నిర్వహించడంపై ఆమె ప్రశ్నించారు. తాము అనేక ప్రజా సమస్యలపై చర్చించాలని అనుకుంటున్నామని తెలిపారు. ఈ నెల 18 నుంచి 22 వరకూ కొత్త పార్లమెంట్ భవనంలో ప్రత్యేక సమావేశాలు జరగనున్నాయి. ఈ సమావేశాల్లో ఏ చర్చలు జరుగుతాయో చెప్పాలని ప్రధానికి రాసిన లేఖలో సోనియా కోరారు. ఇతర పార్టీలతో ఏ మాత్రం చర్చించకుండానే ప్రత్యేక సమావేశాలు నిర్వహించడమేంటని ప్రశ్నించారు. అసలు ఎందుకు ఈ సమావేశాలు పెడుతున్నారో స్పష్టత లేదని అన్నారు. సెప్టెంబర్ 18 నుంచి 22 వరకూ పార్లమెంట్ ప్రత్యేక సమావేశాలకు ఉత్తర్వులు ఇచ్చారు. కానీ మిగతా పార్టీలకు ఓ మాట కూడా చెప్పకుండానే వీటిని ఏర్పాటు చేశారు. మాలో ఎవరికి కూడా ఈ సమావేశాల అజెండా ఏంటో స్పష్టత లేదు. కీలక అంశాలపై చర్చించేందుకు మాకు సమయం కేటాయి స్తారనే ఆశిస్తున్నామని సోనియా గాంధీ తెలిపారు. ఇదే లేఖలో మొత్తం 9 అంశాలను సోనియా ప్రస్తావించారు. దేశ ఆర్థిక వ్యవస్థ, ద్రవ్యోల్బణం, నిరుద్యోగం సమస్యలపై మాట్లాడేందుకు సమయం కేటాయించాలని కోరారు. వీటితో పాటు మరో 8 అంశాలను పేర్కొన్నారు. దేశంలో ప్రస్తుత ఆర్థిక వ్యవస్థ గురించి మాట్లాడాలి. నిత్యావసరాల ధరల పెరుగుదల, నిరుద్యోగతం, చిన్న మధ్య తరహా పరిశ్రమలపై ఒత్తిడి పెరగడం లాంటి అంశాలపై చర్చించేందుకు అవకాశమివ్వాలన్నారు. రైతులకు కేంద్రం ఇచ్చిన హామీలు, కనీస మద్దతు ధర విషయంలో రైతు సంఘాలకు ఇచ్చిన హామీలపై చర్చ జరగాల్సి ఉందన్నారు. మణిపూర్ అల్లర్లపై చర్చించడంతో పాటు, ఆ సమస్యకు పరిష్కారం చూపించడం, శాంతియుత వాతావరణం నెలకొల్పడంపై చర్చ జరగాలన్నారు. హరి యాణా సహాపలు రాష్ట్రాల్లో అశాంతిని తగ్గించేం దుకు తీసుకోవాల్సిన చర్యలపై సమాధానం చెప్పాలని కోరారు. లద్దాఖ్, అరుణాచల్ ప్రదేశ్‌లో చైనా ఆక్రమణలు ఇంకా కొనసాగుతున్నాయి. దీనిపైనా ప్రభుత్వం వివరణ ఇవ్వాలి. కులగణన చేపట్టాల్సిన అవసరంపై చర్చ జరగాలన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల మధ్య సత్సంబంధా లు ఉండేలా చూడాలి. ఈ మధ్య కాలంలో భారీ విపత్తులతో అల్ల కల్లోలమైన రాష్ట్రాల పరిస్థితిపైనా చర్చ జరగాలి. ప్రజా సమస్యలకే ప్రాధాన్యతనిస్తూ సమావేశాల్లో తాము చర్చకు సిద్ధమవుతామని సోనియా గాంధీ స్పష్టం చేశారు. ఈ విషయంలో కేంద్రం తమకు సహకరిస్తుందని ఆశిస్తున్నట్టు వెల్లడించారు. ఈ అంశాలన్నింటినీ చర్చించేందుకు సమయం కేటాయించాలన్నారు. అలాగే ఇతర రాజకీయ పార్టీలతో సంప్రదించకుండానే ప్రత్యేక పార్లమెంటు సమావేశాలను నిర్వహించేందుకు నిర్ణయించారని దుయ్యబట్టారు. ఈ సమావేశాల ఎజెండా గురించి ప్రతిపక్షాలకు తెలియడం లేదన్నారు.

## అతిథులకు ఏ లోటూ రాకుండా చూసుకోండి : ప్రధాని మోదీ

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 6 : భారత్ జీ-20 సదస్సును ప్రతిష్ఠాత్మకంగా నిర్వహిస్తున్న నేపథ్యంలో ప్రధాని నరేంద్రమోదీ సహచర మంత్రులకు కొన్ని కీలక సూచనలు చేశారు. విదేశీ అతిథులకు రెండు రోజులపాటు ఎలాంటి లోటు రాకుండా చూసుకోవాలని చెప్పారు. ఈ సందర్భంగా మంత్రులంతా తమ అధికారిక వాహనాలను పక్కన పెట్టాలని ప్రధాని సూచించారు. ఎక్కువ మంది వీఐపీ వాహనాల్లో తిరిగితే ప్రోటోకాల్ సమస్యలు రావొచ్చని ఆయన భావించారు. అందుకే కేంద్ర మంత్రులు 'భారత్ మండపం', ఇతర వేదికల వద్దకు చేరుకోవడానికి షటిల్ సర్వీసులను వినియోగించుకోవాలని కోరారు. జీ-20 సదస్సు నేపథ్యంలో ప్రధాని నరేంద్రమోదీ అధ్యక్షతన బుధవారం కేంద్ర మంత్రివర్గ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా మంత్రులు 'జీ 20 ఇండియా' మొబైల్ యాప్‌ను డౌన్‌లోడ్ చేసుకోవాలని ప్రధాని సూచించారు. విదేశీ ప్రముఖులతో సంభాషించే సమయంలో అందులోని అనువాదం ఉపయోగపడుతుందని చెప్పారు. ఈ యాప్‌లో అన్ని భారతీయ భాషలు, జీ-20 దేశాల తక్షణ అనువాద ఫీచర్‌ను పొందుపరిచారు. ఇతర ఫీచర్లు సైతం జీ-20 సదస్సు నడిచే తీరుతెన్నులు తెలుసుకోవడానికి అనుకూలంగా ఉంటాయని కొందరు ఉన్నతాధికారులు తెలిపారు. ప్రపంచవ్యాప్తంగా దాదాపు 40 మంది ముఖ్య నేతలు ఈ రెండు రోజుల సదస్సుకు హాజరు కానున్నారు. ఈ నేపథ్యంలో ప్రోటోకాల్ సంబంధిత విషయాలను విదేశాంగశాఖ కార్యదర్శి మోహన్ క్వాత్రా మంత్రులకు వివరించారు. కొందరు మంత్రులకు విదేశీ ప్రముఖులను ఆహ్వానించే బాధ్యతలు అప్పగించారు. అందులో భాగంగా మంగళవారం ఢిల్లీ విచ్చేసిన నైజీరియా అధ్యక్షుడు బోల అహ్మద్ టినుబుకు కేంద్రమంత్రి ఎస్పీఎస్ సింగ్ బగేల్ స్వాగతం పలికారు.

## జమిలి కమిటీలో సభ్యత్వం అందుకేనా?

(మొదటిపేజీ తరువాయి)

ప్రశంసించడంలో మర్మం ఇదేనని చెప్పుకుంటున్నారు. తెలంగాణ ఏర్పాటు చేయాలనుకున్నప్పుడు ఆ ఖ్యాతి తమ పార్టీకి దక్కేలా వ్యూహం రూపొందించుకోవడంలో విఫలం అయ్యింది. ఇందులో ఆజాద్ పాత్ర కూడా ఉందని అంటున్నారు. కాంగ్రెస్ పార్టీ వల్లనే తెలంగాణ వచ్చిందని ప్రజలు భావించే బదులు కేసీఆర్ వల్లనే తెలంగాణ వచ్చిందన్న భావనలో ప్రజలు ఉండడానికి కాంగ్రెస్ కోవర్టు కారణమని అంటున్నారు. తెలంగాణ ఇస్తే తెలంగాణ రాష్ట్ర సమితిని కాంగ్రెస్‌లో విలీనం చేస్తానని కేసీఆర్ చెప్పిన మాటలు నమ్మి కాంగ్రెస్ పూర్తిగా మోసపోయింది. ఆంధ్రప్రదేశ్‌లో కాంగ్రెస్ వ్యవహారాల ఇన్‌చార్జ్‌గా సుదీర్ఘకాలం కొనసాగిన గులాం నబీ ఆజాద్‌కు ఇక్కడి పరిస్థితులు తెలిసి కూడా సోనియాగాంధీకి నిజాలు చెప్పలేదన్న విమర్శలు ఇప్పుడు బయటకు వస్తున్నాయి. కాంగ్రెస్ పుంజుకోకుండా బీజేపీకి ప్రత్యామ్నాయం నిర్మించడం ఇప్పుడు ఎవరికీ సాధ్యం కాదు. నరేంద్ర మోదీ కేంద్ర సంస్థలను ప్రయోగించి ప్రత్యర్థులకు కంటి మీద కునుకు లేకుండా చేస్తున్నారు. ఈ నేపథ్యంలో కాంగ్రెస్ పార్టీ వల్ల లబ్ధి పొందిన నాయకులు ప్రస్తుత కష్టకాలంలో పార్టీకి అండగా ఉండాల్సింది పోయి రాళ్లు వేయడం మొదలు పెట్టారు. ఇదంతా కూడా మోడీ వ్యూహంలో భాగమని కాంగ్రెస్‌లో ఉన్న ప్రస్తుత నేతలు నమ్ముతున్నారు. కాంగ్రెస్ పార్టీని బలహీనపరిచింది, బలహీనపరుస్తున్నదీ కాంగ్రెస్ నాయకులే అన్న విమర్శలు వస్తున్నాయి. అధికారంలో ఉన్నప్పుడు అన్నీ అనుభవించి పార్టీని ఏకాకిగా మార్చిన నాయకులు, అధికారం పోగానే గోడ దూకేశారు. ప్రస్తుత పరిస్థితులను రాహుల్‌గాంధీ సవాలుగా తీసుకోగలిగితే కాంగ్రెస్ పార్టీ భవిష్యత్తు గురించి దిగులు ఉండదని యువనాయకులు అంటున్నారు. సంక్షోభాన్ని అవకాశంగా తీసుకోగలిగిన సామర్థ్యం ఉన్నప్పుడే రాహుల్‌గాంధీ నాయకత్వంపై పార్టీ నాయకులకే కాదు, ప్రజలకు కూడా నమ్మకం ఏర్పడుతుంది. పార్టీ సిద్ధాంతాలకు, విధేయతలకు ఇప్పుడు చోటు లేదు. అధికారం ఎటు ఉంటే అటు దూకుతున్నారు. సమీప భవిష్యత్తులో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చే అవకాశాలు ఉన్నాయన్న నమ్మకం కలిగితే మళ్లీ అంతా కాంగ్రెస్ వెంట నడుస్తారన్న భావనలో ఉన్నారు. పార్టీలో యువ నాయకులకు ప్రాధాన్యం కల్పించక పోవడానికి కూడా కారణం అన్న భావన బలపడుతోంది. వృద్ధనాయకులు పోయిన వారు పోగా ఉన్నవారిని పక్కన పెట్టాలని సూచిస్తున్నారు. రాహుల్‌కు నాయకత్వ లక్షణాలు లేవని, పార్టీకి భవిష్యత్తు లేదని రాళ్లు వేసిన వారికి బుద్ధి చెప్పాల్సి ఉందంటున్నారు. యూపీఏ ప్రభుత్వం ఉన్నంతకాలం అధికారం అనుభ వించిన ఆజాద్, సిబల్ వంటి వారికి ఇప్పుడు పార్టీకి భవిష్యత్తు కనిపించకపోవడం ఆశ్చర్యంగానే ఉంటుంది. అందువల్ల వృద్ధ నేతలను పక్కన పెట్టి యూత్‌ను ఎంకరేజ్ చేయాలన్న భావన పార్టీలో వస్తుంది.

## చంద్రబాబును కేంద్రం అరెస్టు చేసే అవకాశమే లేదు

గుంటూరు, సెప్టెంబర్ 6 (మనం న్యూస్): రాష్ట్రంలో అప్రజాస్వామిక పాలన సాగిస్తున్న వైకాపాను రాజకీయంగా సంహరించేందుకు ప్రజలు ముందుకు రావాలని బీజేపీ జాతీయ కార్యదర్శి సత్యకుమార్ పిలుపునిచ్చారు. గుంటూరులోని వెంకటేశ్వర విజ్ఞాన మందిరంలో జరిగిన కృష్ణాష్టమి వేడుకల్లో సత్యకుమార్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. వైకాపా సర్కారుపై ధ్వజమెత్తారు. దర్మ రక్షణ కోసం పాటుపడిన భగవంతుడు శ్రీకృష్ణుడు. ఎందరో అసురులను సంహరించాడు. గతంలో దేశ వ్యతిరేక శక్తులు దేశాన్ని అంధకారంలోకి నెట్టాయి. మన రాష్ట్రంలో అప్రజాస్వామిక పాలన సాగుతోంది. ప్రశ్నించిన వారిని ఇబ్బందులకు గురి చేస్తున్నారు. ప్రజల్లో చైతన్యం రావాల్సిన అవసరముంది. ప్రజా కంటక పాలన సాగిస్తోన్న వైకాపాను రాజకీయంగా సంహరించేందుకు ప్రజలు ముందుకు రావాలి. అభివృద్ధిని పక్కన పెట్టి అవినీతిలో ఏపీని ముందుకు తీసుకెళ్తున్నారు. మూడేళ్లుగా తాడేపల్లి ప్యాలెస్కు పరిమితమైన జగన్ ఇప్పుడే బయటకు వస్తున్నారు. ప్రజలకు అరచేతిలో వైకుంఠం చూపించి మోసం చేస్తున్నారు. భూముల డిజిటలైజేషన్ కోసం కేంద్రం ఇచ్చిన నిధులు దారి మళ్లించారు. జగనన్న భూ రక్ష పేరుతో పాస్ పుస్తకాలపై తన ఫొటో వేసుకున్నారు. ప్రజల ఆస్తుల మీద కన్నేసి రిజిస్ట్రేషన్ విధానంలో మార్పులు తెచ్చారు. గతంలో ఎవరూ వైకాపా మాదిరిగా ప్రజా కంటక పాలన చేయలేదు. చంద్రబాబుని కేంద్రం అరెస్టు చేసే అవకాశమే లేదు. రాష్ట్ర ప్రభుత్వంపైనే చంద్రబాబు అనుమానం వ్యక్తం చేశారు. మొన్నటి వరకు భారత్ జోడో యాత్ర నిర్వహించిన రాహుల్ గాంధీ ఇప్పుడు భారత్ పేరు వద్దని అంటారా? అని సత్యకుమార్ ప్రశ్నించారు.

## మంత్రి క్షమాపణలు చెప్పాలి

(మొదటిపేజీ తరువాయి)

గురువులే చదువులు చెబుతున్నారనే సంగతి గుర్తించండి. గూగుల్ కంటెంట్ మాత్రమే ఇస్తుంది. విద్యార్థులకు విజ్ఞానాన్ని అందించి వారిని బాధ్యతాయుతమైన పౌరులుగా తీర్చిదిద్ది ఆరోగ్యకరమైన సమాజాన్ని నిర్మించడంలో గురువుల పాత్ర ఎంతో విలువైందని గమనించండి. గూగుల్ సీఈఓ 'సుందర్ పిచై' కూడా తన గురువుల నుండి జ్ఞానాన్ని సంపాదించినవాడే. గురువు అంటే సమసమాజ స్థాపనలో ప్రధాన పాత్ర పోషించాల్సిన వారు. రేపటి సమాజం ఎలా ఉంటుందో నేడు గురువులను బట్టే ఉంటుంది. నేటి సమాజం సహజంగా నిన్నటి గురువుల సృష్టే. అలాంటి గురువును మీరు గురుపూజోత్సవం సభలో అగౌరవ పరుస్తూ చేసిన వ్యాఖ్యలు వెనక్కి తీసుకుని వారికి వెంటనే క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేస్తున్నాను అంటూ గంటా శ్రీనివాసరావు ట్వీట్ చేశారు.

## తూచ్.. అలా అనలేదు

(మొదటిపేజీ తరువాయి)

రేపాయి. మంత్రి క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేస్తూ వివిధ ప్రాంతాల్లో ఉద్యోగులు ఆందోళనకు దిగారు. 'బైజూస్‌తో టెక్నాలజీ అంతా ట్యాబ్‌లో వచ్చింది. గురువుల స్థానంలో ఇప్పుడు గూగుల్ వచ్చింది. గురువులకి తెలియనివి కూడా గూగుల్లో కొడితే తెలిసిపోతున్నాయి. గురువుల కన్నా గూగుల్ మేలు' అంటూ మంత్రి వివాదాస్పద వ్యాఖ్యలు చేశారని ఉపాధ్యాయ సంఘాలు ఆరోపిస్తున్నాయి. ఈ నేపథ్యంలో తాను చేసిన వ్యాఖ్యలపై మంత్రి వివరణ ఇచ్చారు. గురువుల కన్నా గూగుల్ మేలని తాను వ్యాఖ్యలు చేసినట్టుగా దుష్ప్రచారం జరుగుతోందన్నారు. ఆ తరహా వార్తలను తాను ఖండిస్తున్నట్టు వెల్లడించారు. మారుతున్న కాలానికి సాంకేతిక పరిజ్ఞానం అందిపుచ్చుకొని కొంత మంది గూగుల్‌పై ఆధారపడుతూ గురువులను మర్చిపోతున్నారన్న ఉద్దేశంలో తాను మాట్లాడానని చెప్పుకొచ్చారు. తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల పట్ల గౌరవం కలిగిన వ్యక్తిగా తాను ఆ వ్యాఖ్యలు చేయలేదని మంత్రి అన్నారు. గతంలో విద్యాశాఖ మంత్రిగా ఉపాధ్యాయులతో సత్సంబంధా లు కలిగి ఉన్నానని మంత్రి వివరించారు.




## టీటీడీ బోర్డులో నేరచరిత్ర ఉన్న సభ్యులు..!

- హైకోర్టు కీలక ఆదేశాలు

అమరావతి, సెప్టెంబర్ 6 (మనం న్యూస్): తిరుమల తిరుపతి దేవస్థానం (టీటీడీ) కొత్త పాలక మండలిని ఈ మధ్యే నియమిం చింది ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం.. అయితే, కొందరు సభ్యులపై ఆరోపణలు వస్తున్నాయి.. ఈ నేపథ్యంలో దాఖలైన ప్పి విచారణ చేపట్టిన ఆంధ్రప్రదేశ్ హైకోర్టు.. టీటీడీలో నేర చరిత్ర ఉన్న వారు సభ్యులుగా ఉండటంపై వివరణ ఇవ్వాలని ఆదేశాలు జారీ చేసిం ది.. అయితే, ఎండోమెంట్ చట్టాలకు వ్యతిరేకంగా నేరచరిత్ర ఉన్న వ్యక్తులు శరత్ చంద్రారెడ్డి, డాక్టర్ కేతన్, సామినేని ఉదయభాను నియామకం చెల్లదంటూ విజయవాడకి చెందిన మాజీ రైల్వే ఉద్యోగి చింతా వెంకటేశ్వర్లు హైకోర్టులో పిల్ వేశారు.. ఢిల్లీ లిక్కర్ స్కామ్‌లో నిందితుడిగా ఉన్న శరత్ చంద్రారెడ్డి మరియు ఎమ్మెల్యే ఉదయభాను, డాక్టర్ కేతన్ పై తీవ్రమైన నేరారోపణలు ఉన్నాయ ని.. పరమ పవిత్రమైన తిరుపతి దేవస్థానంలో ఇలాంటి నేరచరిత్ర వున్నవారు ఉండటం భక్తుల మనోభావాలకి తీవ్ర విఘాతం కలిగిం చే విధంగా ఉన్నాయని పేర్కొన్నారు. తాత్కాలిక బెయిల్ పై కొనసాగుతున్న నిందితుడిని తిరుమల తిరుపతి దేవస్థానంలో రాజకీయ ప్రయోజనాలతో ఎన్నిక చేయటం చట్ట విరుద్ధమంటూ తన పిల్లో పేర్కొన్నారు. అయితే, దీనిపై విచారణ జరిపిన జస్టిస్ ఆకుల శేష సాయి, జస్టిస్ రఘునందన్ రావు ధర్మాసనం.. ప్రతివాదులుగా ఉన్న దేవదయ శాఖ కమిషనర్, తిరుపతి తిరుమల తిరుపతి దేవ స్థానం ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్‌ని వివరణ కోరింది.. తమకు వివరణ ఇవ్వాలంటూ దేవాదాయ శాఖ కమిషనర్, టీటీడీ ఈవోకు ఆదేశా లు జారీ చేసింది హైకోర్టు.. ఇక, ఈ కేసులో తదుపరి విచారణను బుధవారానికి వాయిదా వేసింది ఆంధ్రప్రదేశ్ హైకోర్టు.

## తగ్గేదే లే!

(మొదటిపేజీ తరువాయి)

పెట్టి రివర్స్ పాలనకు తెరతీశారున్నారు. జగన్ రెడ్డికి బటన్ నొక్కడం ఒక్కటే తెలుసని.. ప్రజలకు ఇచ్చిన డబ్బులు కంటే పేపర్ ప్రకటనలకు ఎక్కువ ఇచ్చారన్నారు. తాను ష్యూరిటీ ఇస్తున్న పేదలను ధనవంతులుగా మారుస్తానని చంద్రబాబు హామీ? ఇచ్చారు. కురుక్షేత్రం, రామాయణంలో ధర్మం గెలిచినట్లు మనం గెలుస్తున్నాం అరాచక పాలన అంతం కోసం ఇంటికి ఒకరు ముందుకు రావాలని పిలుపునిచ్చారు. పుంగనూరు, అంగళ్లు ఘటనల్లో చంద్రబాబుపై ఏ వన్ గా కేసు నమోదు చేశారు. చంద్రబాబు ముందస్తు బెయిల్ తెచ్చుకోలేదు. ఇతర నిందితులు తెచ్చుకున్నారు. అయితే ఈ అంశాన్ని సుప్రీంకోర్టులో ప్రభుత్వం సవాల్ చేసింది. ఈ కేసులోనే చంద్రబాబును అరెస్ట్ చేస్తారన్న ప్రచారం జరుగుతోంది. తనకు సమాచారం ఉండటంతోనే చంద్రబాబు ఈ వ్యాఖ్యలు చేశారని భావిస్తున్నారు.

## తప్పుడు నోటీసులతో వైసీపీ కుట్ర

విజయవాడ, సెప్టెంబర్ 6 (మనం న్యూస్): సీఎం జగన్ రెడ్డి ఢిల్లీ స్థాయిలో లాబీయింగ్ చేసి, చంద్రబాబుకు తప్పుడు నోటీసులు ఇప్పించినంత మాత్రాన టీడీపీ అధినేత అవినీతి పరుడు కాదని, ఎల్లో మీడియా విషప్రచారం చేస్తేనో, వైసీపీ నేతలు దుష్ప్రచారం చేస్తేనో చంద్రబాబు తప్పు చేసినట్టుకాదని టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యుడు బొండా ఉమామహేశ్వరరావు అన్నారు. బుధవారం ఆయన విజయవాడలో మీడియాతో మాట్లాడుతూ అవినీతి సామ్రాట్ జగన్ రెడ్డి నీతిమాలిన చరిత్ర విషపు మీడియా, బ్లూ మీడియా, వైసీపీ నేతలకు తప్ప దేశమంతా తెలుసునని అన్నారు. 40 ఏళ్ల సుదీర్ఘ రాజకీయ జీవితంలో ఏ మచ్చా, ఎలాంటి అవినీతి మరక లేని ఏకైక నాయకుడు దేశంలో చంద్రబాబు ఒక్కరేనని స్పష్టం చేశారు. బాబుకు వచ్చిన ఐటీ నోటీసులపై సమాధానం ఇవ్వడం జరిగిందని, బాబు వద్ద గతంలో పీఎస్‌గా పనిచేసిన శ్రీనివాస్ ఇంట్లో జరిగిన ఐటీ సోదాలపై అప్పుడే అసెస్‌మెంట్ ఆర్డర్ ఇవ్వడంతో ఐటీ విభాగం సంతృప్తి చెందిందని బోండా ఉమ అన్నారు. ఏమీ లేనిదాన్ని ఉన్నట్టు చిత్రీకరిస్తూ, విషప్రచారంతో ప్రజల్ని నమ్మించడం జగన్ రెడ్డికి, అతని కుటుంబానికి బాగా అలవాటేనని విమర్శించారు. గతంలో రాజశేఖర్ రెడ్డి, చంద్రబాబు అవినీతి చేశారంటూ హౌస్ కమిటీలు వేసి, ఏమీ నిరూపించలేక భంగపడ్డారన్నారు. జగన్ తల్లి విజయమ్మ కోర్టుల్లో కేసులు వేసి, ఆధారాలు చూపలేక వాటిని వెనక్కు తీసుకున్నారని, ప్రతిపక్షంలో ఉండి చంద్రబాబు రూ.6లక్షల కోట్ల అవినీతి చేశారని, తప్పుడు సమాచారంతో పుస్తకాలు ముద్రించిన జగన్ రెడ్డి ఈ నాలుగేళ్లలో ఏం నిరూపించారని ప్రశ్నించారు. ప్రజల్లో తనపై పెరుగుతున్న ఈర్ష్యా ద్వేషాలను కప్పిపుచ్చడానికే జగన్ రెడ్డి.. చంద్రబాబుకు ఐటీ నోటీసులని దుష్ప్రచారం మొదలెట్టారని మండిపడ్డారు. అవినీతి పునాదులపై పుట్టిన వైసీపీ.. మీడియా.. చంద్రబాబు, టీడీపీపై దుష్ప్రచారంతో శునకానందం పొందుతోందని బొండా ఉమామహేశ్వరరావు అన్నారు.

## మూడ్రోజులు భారీ వర్షాలు

(మొదటిపేజీ తరువాయి)

తెలిపింది. రానున్న 24 గంటల్లో కోస్తా, రాయలసీమల్లో అనేకచోట్ల వర్షాలు, అక్కడక్కడా భారీవర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ అంచనా వేసింది. ఉపరితల ఆవర్తనం ప్రభావంతో ఏపీలో మూడు రోజుల పాటు తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ వెల్లడించింది. బలమైన గాలులు గంటకు 30 నుంచి 40 కిలోమీటర్ల వేగంతో వీస్తాయని తెలిపింది. కొన్నిచోట్ల ఒక్కసారిగా ఉరుములు మెరుపులతో కూడిన వర్షాలు కూడా పడే ఆస్కారం ఉంది. పిడుగులు పడే అవకాశం ఉండటంతో రైతులు, ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అధికారులు సూచిస్తున్నారు.

## భారత్‌తో విభేదాలు పక్కన పెట్టండి

న్యూయార్క్, సెప్టెంబర్ 6 : ఇండియాతో ఉన్న విబేధాలను పక్కనపెట్టి, ఢిల్లీలో జరగబోయే జీ20 సమావేశాల్లో తమ సమస్యలను పరిష్కరించుకోవాలని, ఆ సమావేశాల్లో నిర్మాణాత్మక పాత్రను పోషించాలని చైనాను అమెరికా కోరింది. ఆ దేశ జాతీయ భద్రతా సలహాదారు జేక్ సుల్లివన్ ఈ అభ్యర్థన చేశారు. ఒకవేళ చైనా ఆ సమావేశాలను చెడగొట్టాలనుకుంటే అది ఆ దేశ ఉద్దేశమని జేక్ తెలిపారు. ఢిల్లీలో జరిగే జీ20 సమావేశాలకు అధ్యక్షుడు జిన్‌పింగ్ వెళ్లడం లేదని చైనా స్పష్టం చేసిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో అమెరికా ఆ కామెంట్ చేసినట్లు తెలుస్తోంది. ఢిల్లీలో 9, 10వ తేదీల్లో జీ20 సమావేశాలు జరగనున్నాయి. ఈ సమావేశాలకు చైనా ప్రధాని లీ కియాంగ్ హాజరుకానున్నారు.

## ఎస్సీ వర్గీకరణ బిల్లుకు మద్దతు తెలపండి

- సత్యవేడు ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలంకు వినతిపత్రం సమర్పించిన ఎమ్మార్పీఎస్ నాయకులు

బుచ్చినాయుడు కండ్రిగ. సెప్టెంబర్ 6, మనం న్యూస్: ఎస్సీ వర్గీకరణకు మద్దతు తెలపాలని,రాష్ట్ర ప్రభుత్వం ఇందుకు సహకరించాలని కోరుతూ సత్యవేడు ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలంకు ఎమ్మార్పీఎస్ సాయి మాదిగ ఆధ్వర్యంలో వినతిపత్రం సమర్పించారు.ఈనెల 18 నుండి 22 వరకు జరిగే పార్లమెంటు సమావేశాలలో ఎస్సీ వర్గీకరణకు మద్దతు తెలపడం కోసం బిల్లు పెట్టి చట్టబద్ధత కల్పించాలని, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం నుండి కేంద్ర ప్రభుత్వానికి లేఖ రాసి మద్దతు తెలపాలని వినతి పత్రంలో కోరారు. ప్రభుత్వానికి తెలియజేస్తానని ఎమ్మెల్యే గారు హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో...ఎమ్మార్పీఎస్ ఉమ్మడి చిత్తూరు జిల్లా కన్వీనర్ రాగిపట్టు రాఘవయ్య మాదిగ ఎమ్మార్పీఎస్ సత్యవేడు నియోజకవర్గం కన్వీనర్ చిన్న రాఘవయ్య మాదిగ, కో, కన్వీనర్ ఎర్రమల్లి గౌరి భాస్కర్ మాదిగ, మాహజన సోషలిస్ట్ పార్టీ నియోజకవర్గ కో కన్వీనర్ ఐతం సుధాకర్ మాదిగ, ఎమ్మార్పీఎస్ ఎమ్మెస్ ఎఫ్ సత్యవేడు కన్వీనర్ కంటిపల్లి ధనరాజ్ మాదిగ, ఎమ్మెస్ ఎఫ్ బి ఎన్ కండ్రిగ మండల నాయకులు బద్రి మాదిగ,సుధీర్ మాదిగ, ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు, వెంకటసుబ్బయ్య మాదిగ, తదితరులు పాల్గొన్నారు.

## స్విమ్స్ ప్రొఫెసర్ డా.అపర్ణ బిట్లకి రాష్ట్ర స్థాయి ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు



తిరుపతి, సెప్టెంబర్ 6, మనం న్యూస్ : శ్రీ వేంకటేశ్వర యూనివర్శిటి మెడికల్ సైన్సెస్ బయోకెమిస్ట్రీ విభాగాధిపతిగా పనిచేస్తున్న ప్రొవ డావ అపర్ణ బిట్ల రాష్ట్ర స్థాయి ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు అందుకున్నారని మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ రాము బుధవారం ఒక ప్రకటనలో తెలియజేశారు. విశాఖపట్నంలో 5వ తేది మంగళవారం జరిగిన గురుపూజోత్సవ కార్యక్రమంలో రాష్ట్ర విద్యా శాఖ మంత్రి బొత్స సత్యనారాయణ చేతుల మీదుగా 2022-23 సంవరానికి గాను ప్రొవ డావ అపర్ణ ఆర్ బిట్ల అవార్డు అందుకుందన్నారు. ప్రొవ అపర్ణ బిట్ల నాగపూర్ లోని ప్రభుత్వ వైద్య కళాశాలలో గ్రాడ్యుయేషన్, పి.జి. పూర్తి చేసి 2002 సెప్టెంబర్ 5వ తేదిన స్విమ్స్ సీనియర్ రెసిడెంట్‌గా చేరి బయోకెమిస్ట్రీ విభాగాధిపతిగా ఇంటర్నల్ పిర్యాదుల కమిటి చైర్ పర్సన్‌గా మహిళా వైద్య కళాశాల వైస్ ప్రిన్సిపల్ గా విధులు నిర్వహించి, ప్రస్తుతం 2023 ఏప్రిల్ నుండి స్విమ్స్ ఇన్ చార్జ్ రిజిస్ట్రార్ అదనపు బాధ్యతలు నిర్వహిస్తున్నారు. ఆమెకు 23 సంవల బోధన, పరిశోధన అనుభవం ఉందన్నారు. ఉత్తమ అవార్డు రావడం పట్ల పలువురు అధ్యాపకులు ఆమెకు అభినందనలు తెలియజేశారు.

## వైభవంగా రుక్మిణి సత్యభామ సమేత వేణుగోపాలస్వామి కళ్యాణం



రామచంద్రాపురం, సెప్టెంబర్ 6, మనం న్యూస్: రామచంద్రాపురం మండలం సి రామాపురం సమీపంలోని గోవర్ధనగిరిపై వెలసి ఉన్న శ్రీ చిన్మయా వేణుగోపాల స్వామి ఆలయంలో శ్రీకృష్ణాష్టమి వేడుకలలో భాగంగా 3వ రోజైన బుధవారం ఉదయం రుక్మిణి, సత్యభామ సమేత శ్రీ చిన్మయ వేణుగోపాల స్వామి వారి కల్యాణోత్సవం వైభవంగా నిర్వహించారు.150 మంది దంపతులు సంప్రదాయ దుస్తులతో స్వామి వారి కల్యాణోత్సవంలో పాల్గొన్నారు. వేద పండితులు శాస్త్రోక్తంగా స్వామివారి కళ్యాణ తంతు నిర్వహించారు. కళ్యాణంలో పాల్గొన్న దంపతులందరికీ పసుపు కుంకుమలతో పాటు స్వామివారి ప్రసాదాన్ని అందించారు. సాయంత్రం 6గం కు ఊంజల సేవ ,గరుడ వాహన జరిపించారు.ఈ కార్యక్రమములో చిన్మయ మిషన్ చీఫ్. ప్యాట్రన్ మబ్బు సూర్య నారాయణరెడ్డి, తన కార్యదర్శి ఎంకె రాజశేఖర్ రెడ్డి, సభ్యులు పార్ధ, సారధి, కోదండ, కుమార్ శేఖర్, జగదీష్, నరసింహారావు, పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## తిరుమలలో శ్రీ కృష్ణ జన్మాష్టమి, ఉట్లోత్సవ వేడుకలకు ఏర్పాట్లు పూర్తి

తిరుమల, సెప్టెంబర్ 6, మనం న్యూస్: తిరుమలలో సెప్టెంబరు 7, 8వ తేదీల్లో జరుగనున్న శ్రీ కృష్ణజన్మాష్టమి, ఉట్లోత్సవ వేడుకలకు టీటీడీ ఏర్పాట్లు పూర్తి చేసింది. ఇందులో భాగంగా తిరుమల శ్రీవారి ఆలయంలోని బంగారు వాకిలి చెంత గురువారం రాత్రి 8 నుండి 10 గంటల నడుమ గోకులాష్టమి ఆస్థానం ఘనంగా నిర్వహిస్తారు. అదేవిధంగా గోగర్భం డ్యామ్ చెంత వెలసియున్న ఉద్యానవనంలో కాళీయమర్ధనుడు అయిన శ్రీకృష్ణుడుకి ఉదయం 10.30 నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు పంచాభిషేకాలు ఘనంగా జరుగనున్నాయి. తరువాత ప్రసాద వితరణ కార్యక్రమం జరుగనుంది. సెప్టెంబరు 8వ తేదీ శుక్రవారం తిరుమలలో ఉట్లోత్సవాన్ని మధ్యాహ్నం 4 గంటల నుండి రాత్రి 8 గంటల మధ్య ఆలయ నాలుగు మాడ వీధులలో అత్యంత వైభవంగా నిర్వహించనున్నారు. ఈ ఉట్లోత్సవాన్ని తిలకించడానికి శ్రీ మలయప్పస్వామివారు బంగారు తిరుచ్చిపై, శ్రీకృష్ణస్వామివారు మరో తిరుచ్చిపై తిరుమాడ వీధులలో ఊరేగుతూ తిలకిస్తారు. యువకులు ఎంతో ఉత్సాహముతో ఉట్లను కొడుతూ స్వామివార్లకు ఆనందాన్ని చేకూర్చుతారు. ఈ ఉట్లోత్సవాన్ని పురస్కరించుకొని సెప్టెంబరు 8వ తేదీన కల్యాణోత్సవం, ఊంజల్సేవ, ఆర్జిత బ్రహ్మోత్సవం, సహస్రదీపాలంకార సేవలను టిటిడి రద్దు చేసింది.

# ఘనంగా శ్రీ కృష్ణ జన్మాష్టమి వేడుక

- సాంస్కృతిక కార్యక్రమాలతో అలరించిన విద్యార్థులు
- విద్యాభ్యాసం నుంచే మన దేశ సంస్కృతి సంప్రదాయాలను తెలుసుకోవాలి
- ప్రిన్సిపాల్ సేతు





మదనపల్లె క్రైమ్, సెప్టెంబర్ 6, మనం న్యూస్ : మదనపల్లె పట్టణం లోని సొసైటీ కాలనీ నందు గల విజయభారతి ఇంగ్లీష్ మీడియం హై స్కూల్ నందు బుధవారం శ్రీ కృష్ణ జన్మాష్టమి వేడుకలను ఘనంగా నిర్వహించారు. అధిక సంఖ్యలో చిన్నారులు శ్రీకృష్ణుని వేషధారణతో హాజరై కన్నుల విందు చేశారు. ముఖ్యంగా శ్రీకృష్ణుని జన్మ దినాన్ని పురస్కరించుకొని విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆహుతులను అలరించాయి. ఈ సందర్భంగా విద్యార్థులు ప్రదర్శించిన నృత్యాలు చూపర్లను ఆకట్టుకున్నాయి సుమారు 100 మందికి పైగా విద్యార్థిని విద్యార్థులు చిన్ని కృష్ణుని వేషధారణతో స్కూల్ కు రావడంతో స్కూలు ప్రాంగణమంతా శ్రీ కృష్ణుడే కలియ తిరిగిన అనుభూతిని కల్పించింది. అనంతరం పాఠశాల ప్రిన్సిపాల్ సేతు శ్రీకృష్ణుడు వెన్న దొంగలించిన ఉట్టిని కొట్టి విద్యార్థులను అలరించారు. అనంతరం ప్రిన్సిపల్ సేతు మాట్లాడుతూ విద్యాభ్యాసం నుంచే పిల్లల్లో మన దేశ సంస్కృతి సంప్రదాయాలను తెలియజేయాల్సిన అవసరం పాఠశాల ఉపాధ్యాయులపై ఉందన్నారు. కావున విద్యార్థుల్లో మన దేశ సంస్కృతి సంప్రదాయాలను పెంపొందించే విధంగా ప్రతి ఒక్క పండుగ వేడుకలను విద్యార్థులచే పాఠశాలలో నిర్వహించడం అనవాయతిగా వస్తోందన్నారు. విద్యార్థుల తల్లిదండ్రులు సైతం పాఠశాలలో నిర్వహించే కార్యక్రమాలకు స్పందిస్తూ తమ పిల్లలను అందుకు అనుగుణంగా తయారు చేసి పంపిస్తుండడం శుభపరిణామం అన్నారు. అందుకు తల్లిదండ్రులకు కృతజ్ఞతలు తెలిపారు. ప్రతి ఒక్కరూ మన దేశ సంస్కృతి సంప్రదాయాలను, పండుగల యొక్క ప్రాముఖ్యత లను తెలుసుకోవాలని వివరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, విద్యార్థిని విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



## శ్రీవారి ఆశీస్సులతో తిరుపతి విశ్వవ్యాప్తం

- స్మార్ట్ సిటీసుందరమైన మహానగరంగా
- మరో మంచినీటి పైప్ లైన్
- డీకేటి ఇళ్లకు పట్టాలు
- నగర ఉప మేయర్ అభినయ్ రెడ్డి



తిరుపతి ప్రెస్ క్లబ్, సెప్టెంబర్ 6, మనం న్యూస్ : శ్రీవారి ఆశీస్సులతో ఆధ్యాత్మిక ప్రాంతం (తిరుమల) స్థాయిలో స్మార్ట్ సిటీ తిరుపతిని కూడా సుందరవంతమైన అద్భుత మహానగరంగా శుభ్రతలో భాగంగా తీర్చిదిద్దుతామని, మరో మంచినీటి పైప్ లైన్ వేస్తామని స్థానికులకు డీకేటి ఇళ్లకు పట్టాలు పంపిణీ చేస్తామని నగర కార్పొరేషన్ ఉపమేయర్ భూమన అభినయ రెడ్డి వెల్లడించారు. తిరుపతి ప్రెస్ క్లబ్ లో బుధవారం విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ తిరుపతి మున్సిపల్ కార్పొరేషన్ స్థాయిలో సుమారు 1200 మంది పారిశుధ్య కార్మికులు మాత్రమే పని చేస్తున్నారన్నారు. నేడు మహానగరంగా విస్తరించిన తిరుపతి లో ప్రతిరోజు స్థానికేతరులైన భక్తులు లక్షల్లో విచ్చేస్తుంటారని గుర్తు చేశారు. వారు బస్సులు, కార్లు తదితర వాహనాల్లో ప్రయాణిస్తూ , తిరుపతి రోడ్లను చెత్తతో అపరిశుభ్రం చేస్తున్నారన్నారు. వాటిని కార్పొరేషన్ కార్మికులే శుభ్రం చేస్తున్నారని తెలియజేశారు. తిరుమల తిరుపతి దేవస్థానం లో తిరుపతి ఓ బాగమన్నారు. కావున. తితిదే ద్వారా 1600 మంది నూతన కార్మికులను అపాయింట్మెంట్ చేస్తే తిరుమల తరహాలో తిరుపతి కూడా పరిశుభ్రతకు భారత్లో స్మార్ట్ సిటీ గా తిరుపతి నిలుస్తుందని టీటీడీ సేవలను కొనియాడారు. స్వాతంత్రం వచ్చిన తర్వాత ఆనాటి తిరుపతిలోని కుంటలలో నివాసాలు ఏర్పరచుకుని , దశాబ్దాల కాలంగా పట్టాలు లేకుండా పట్టాల కోసం గత ప్రభుత్వ పాలకులను అభ్యర్థించిన ఫలితం లేకుండా పోవడంతో. తిరుపతి స్థానికుల చిరకాల కోరికను ఎమ్మెల్యే భూమన కరుణాకర్ రెడ్డి తీర్చనున్నారని తెలిపారు. దాదాపు 8 వేల ఇళ్లకు పట్టాలు ఇవ్వడానికి వైసీపీ ప్రభుత్వం సిద్ధంగా ఉందని తెలియజేశారు మాస్టర్ ప్లానలో భాగంగా కరకంబాడి రోడ్డు (ఆర్టీవో ఆఫీస్) ఎదురుగా వెళ్లే రోడ్డు గత తుడా వీసి చందనా ఖాన్ ప్రతిపాదించిందని. ఈ రహదారి తిరుచానూరుకు అణువుగా త్వరగా చేరుకునేలా భక్తులకు ఉపయోగకరంగా ఉందని, టీటీడీ ద్వారా రోడ్లను వేయాలని అభ్యర్థించారు. అలాగే శెట్టిపల్లి భూముల సమస్యలను కూడా పరిష్కరించనున్నామన్నారు. నగరంలో రెండు తాగునీటి పైప్ లైన్లను ప్రజల దాహార్తిని తీర్చే దిశగా ఏర్పాటు చేశామని, ఒక పైప్ లైన్ ఇబ్బంది అయినా మరో లైన్ ద్వారా మంచినీరు ప్రజలకు అందుతుందన్నారు. కాళహస్తి ప్రాంతం , కైలాసగిరి జలాశయం నుండి తిరుపతికి మరింత తాగునీరు అందిస్తామన్నారు. నగర కార్పొరేషన్ టిటిడి కి అన్ని విధాలుగా సహాయ సహకారాలు అందిస్తుందని అదే కోణంలో టీటీడీ ద్వారా తిరుపతిని అభివృద్ధి చేసే దిశగా ముందుకు నడవాలని టీటీడీ బోర్డును కోరారు. స్మార్ట్ సిటీ నిధులతో క్రికెట్ స్టేడియం తదితర వాటిని నిర్మించే దిశగా పయనిస్తున్నామన్నారు టిటిడి కి సంబంధించిన ప్రాపర్టీ టాక్స్ లలో ఎగ్జమ్షన్ ఉందన్నారు. మహాబలిపురం తదితర ప్రాంతాలతోపాటు తిరుచానూరు లో సైతం టోల్ చార్జెస్ వసూలు చేస్తున్నారన్నారు. కానీ తిరుపతిలో అటువంటి చార్జీలు ఇప్పటికి లేవన్నారు. టీటీడీ బోర్డు సహకరిస్తే కార్పొరేషన్ కలసి తిరుపతిని మరింత గా దేశంలోనే మొదటి స్థానాన్ని తీసుకువస్తామన్నారు. తిరుపతిని అభివృద్ధి చేసే దిశగా టిటిడి సహకారం పై ప్రతిపక్షాలను కలుపుకొని వారి మద్దతుతో ముందుకెళ్తామన్నారు. ఈ విలేకరుల సమావేశంలో కార్పొరేటర్లు 42 వ డివిజన్ కార్పొరేటర్ శేఖర్ రెడ్డి, వెంకటేష్ రెడ్డి, నరసింహాచారి, ఎ స్కేబాబు, పొన్నాల చంద్ర తదితరులతోపాటు కోఆప్షన్ మెంబర్స్ శ్రీదేవి, షేక్ ఇమామ్ సాహెబ్ లతోపాటు 49 డివిజన్ల కార్పొరేటర్లు పాల్గొన్నారు.

## ఘనంగా రాజు వీధిలో కృష్ణాష్టమి వేడుకలు



బంగారుపాలెం, సెప్టెంబర్ 6, మనం న్యూస్ : బంగారుపాలి మండలంలోని బుధవారం రాజా వీధి లో ఘనముగా శ్రీ కృష్ణ వేడుకలను అంగరంగ వైభవంగాకృష్ణాష్టమి వేడుకలు నిర్వహించారు. ఆలయ సంప్రదాయ ప్రకారం ఆలయ అర్చకులు కృష్ణాష్టమి రోజున భక్తులు ధనంజయరావు.బాలాజీ. లత. కృష్ణాష్టమి వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. మేజర్ వీధి. రాజా వీధి భక్తులు మహిళా భక్తులు అంగరంగ వైభవంగా మహిళలు ఉదయాన్నే లేచి ఇల్లు శుభ్రం చేసి తలుచుకొని భక్తులు ప్రత్యేక పూజలు అభిషేకంచారు. అనంతరం రాజా వీధిలో శ్రీ కృష్ణ ఆలయను చేరుకొని ప్రత్యేక పూజలు అభిషేకం నిర్వహించారు. ఆలయానికి తట్టి వచ్చిన భక్తులకు ఆలయ సిబ్బంది పసుపు కుంకుమప్రసాదాలు అందజేశారు. ఆలయంలోని మహిళా భక్తులు ప్రత్యేక పూజలతో పాటు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. గోపాలునికి మేళ తాళాలతో ఆలయం ముందు మహిళా భక్తులు కోలాటాలు వేశారు. పాల్గొన్నారు


## రిజిస్ట్రేషన్ లేని వారి మందుల షాపుల లైసెన్సులను రద్దు చేయండి

- సింగన మల సుమన్



రేణిగుంట సెప్టెంబర్ 6, మనం న్యూస్: నకిలీ ఆర్.ఎం.పి వైద్యులు ఇచ్చే ప్రిస్కిప్షన్ లకు మందుల షాపుల షెడ్యూల్ , హెచ్ 1, జి, మరియు ఎక్స్ వంటి రకాలకు చెందిన మందులను జారీ చేయకూడదనీ, మందులు జారీ చేయడం నేరమని, అటువంటి మందుల షాపులపై ఔషధ నియంత్రణ శాఖ అధికారులు చట్టపరమైన చర్యలు చేపట్టి, లైసెన్సులను రద్దు చేయాలని ఆంధ్రప్రదేశ్ ఫార్మసిస్టుల సమాఖ్య రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ సింగనమల సుమన్ అన్నారు. డ్రగ్స్ మరియు కాస్మటిక్ చట్టంలో సెక్షన్ 2 (వవ) ప్రకారం ఆర్.ఎం.పి అంటే రిజిస్టర్డ్ మెడికల్ ప్రాక్టిషనర్ ఎంబిబిఎస్ కోర్స్ చదివి, ఇండియన్ మెడికల్ కౌన్సిల్ చట్టం 1956 కింద ఏదైనా రాష్ట్ర మెడికల్ కౌన్సిల్ లో రిజిస్టర్ పొంది ఉండాలని అటువంటి వారినే రిజిస్టర్డ్ మెడికల్ ప్రాక్టీషనర్ అని అంటారని, ఇలా రిజిస్ట్రేషన్ పొందిన మెడికల్ ప్రాక్టీషనర్లే అల్లోపతి మందులపై ప్రిస్క్రిప్షన్లు రాసే అధికారం ఉంటుందని, అటువంటి వారి వ్రాసే ప్రిస్క్రిప్షన్లకే మందుల షాపుల వారు మందులను జారీ చేయాలని, అలాకాకుండా రూరల్ మెడికల్ ప్రాక్టీషనర్ అనే టైటిల్ పెట్టుకొని మేము ఆర్ఎంపీలము అంటూ ప్రిస్క్రిప్షన్లు రాసి డ్రగ్స్ మరియు మెడికల్ చట్టాల ఉల్లంఘనలకు పాల్పడే వారి ప్రిస్క్రిప్షన్లకు మందులను జారీ చేయడం కూడా నేరమే అని, అటువంటి మందుల షాపులపై తక్షణమే రాష్ట్రవ్యాప్తంగా తనిఖీలు నిర్వహించి చట్టపరమైన చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. వ్యాపారమే ధ్యేయంగా కొన్ని మందుల షాపుల వారు తమ పక్కనే నకిలీ ఆర్ఎంపీ వైద్యులను ఏర్పాటు చేయించుకుని అక్రమ దారుల్లో మందుల అమ్మకాలు చేస్తున్నారు. నకిలీ వైద్యులు ఆర్.ఎం.పి పేరుతోనే ఆగిపోకుండా కొంతమంది పీఎంపీ అంటూ, ట్రెడిషనల్ మెడిసిన్ అంటూ నకిలీ ఆయుర్వేదం సర్టిఫికెట్లతో, ఫస్ట్ ఎయిడ్ క్లినిక్ లు అంటూ మెడిసిన్ ప్రాక్టీస్ చేస్తూ ప్రిస్క్రిప్షన్లు రాసి ప్రజల ఆరోగ్యంతో ఆడుకుంటున్న నకిలీ వైద్యులపై జిల్లా వైద్యాధికారులు కేసులు నమోదు చేయాల్సి ఉంది. డ్రగ్స్ మరియు మెడికల్ నిరోధక చట్టాల ఉల్లంఘనల కింద ఎన్ఫోర్స్మెంట్ అధికారులు కేసులు నమోదు చేయడమే గాక , క్వాలిఫైడ్ వైద్యుల రూపంలో ప్రజలను మోసం చేస్తున్నందుకు గానూ భారతీయ శిక్షాస్మృతి ప్రకారం పోలీసులు కూడా నకిలీ వైద్యులపై ఐపీసీ 416, 419, 420 సెక్షన్ల ప్రకారం కేసులు నమోదు చేసి శిక్ష పడేలా చేయాలని, ఇటువంటి నేరాలను , చట్ట ఉల్లంఘనలను అరికట్టడానికి ఆయా నిరోధక శాఖలు పోలీసులతో కలిసి అనుసంధానంగా పనిచేయాలని, అప్పుడే ఇటువంటి నేరాలు క్షేత్రస్థాయిలో అరికట్టబడతాయని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు.

## సీఎం సహాయనిధి చెక్కులు అందజేసిన తుడా ఛైర్మెన్ చెవిరెడ్డి మోహిత్ రెడ్డి



తిరుపతి రూరల్, సెప్టెంబర్ 6, మనం న్యూస్:రాష్ట్ర ప్రజలకు ముఖ్యమంత్రి సహాయనిధి అండగా నిలుస్తోందని తుడా ఛైర్మెన్ చెవిరెడ్డి మోహిత్ రెడ్డి అన్నారు.బుధవారం తిరుపతి రూరల్ మండలం తుమ్మలగుంట నివాసం వద్ద బాధితులకు తుడా ఛైర్మెన్ సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు అందజేశారు. పాకాల - 2, దామలచెరువుకు చెందిన బాధితురాలు తండ్రి శేషాద్రి రూ.5 లక్షలు, దామల చెరువుకు చెందిన గణపతి రెడ్డి రూ.60 వేలు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు అందుకున్నారు.ఈ సందర్భంగా చెవిరెడ్డి మోహిత్ రెడ్డి మాట్లాడుతూ వైఎస్ఆర్సీపీ ప్రభుత్వ పాలనలో అన్ని వర్గాల సంక్షేమానికి సీఎం జగనన్న పెద్దపీట వేస్తున్నారని తెలిపారు. పేద ప్రజల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకుని ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా ఎంతో మందికి ఆర్థిక సాయం అందిస్తున్నట్లు వెల్లడించారు. నియోజకవర్గ వ్యాప్తంగా వేల కుటుంబాలను సీఎం సహాయ నిధి ద్వారా ఆదుకున్నామన్నారు.

## అరెగెలవారిపల్లిలో.. వైభవంగా శ్రీకృష్ణాష్టమి వేడుకలు

- ముఖ్య అతిథిగా తుడా ఛైర్మెన్ చెవిరెడ్డి మోహిత్ రెడ్డి హాజరు
- గోపూజ, ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహణ



చంద్రగిరి, సెప్టెంబర్ 6, మనం న్యూస్: చంద్రగిరి మండలం పన పాకం పంచాయతీ పరిధిలోని అరిగెలవారిపల్లిలో శ్రీకృష్ణాష్టమి వేడుకలు అంగరంగ వైభవంగా నిర్వహించారు. బుధవారం ఈ వేడుకలకు తుడా ఛైర్మెన్ చెవిరెడ్డి మోహిత్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. గ్రామం లోని చిన్నారులు కోలాటాలు ఆడుతూ మోహిత్ రెడ్డికి ఘనంగా స్వాగ తం పలికారు. మహిళలు పెద్ద సంఖ్యలో తరలివచ్చి ఆయన్ను ఆహ్వానిం చారు. ముందుగా గోపూజ నిర్వహించిన మోహిత్ రెడ్డి అనంతరం శ్రీకృ ష్ణ ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ నిర్వహకులు మోహిత్ రెడ్డి ని ఘనంగా సన్మానించి సత్కరించారు. రాధా కృష్ణులతో ఉన్న చిత్రపటాన్ని మోహిత్ రెడ్డికి బహూకరించారు. ఈ సందర్భంగా మోహిత్ రెడ్డి మాట్లాడుతూ.. జిల్లాలో ఎక్కడా జరగని విధంగా శ్రీకృష్ణ వేడుకలు గత 20 ఏళ్లుగా నిర్వహిస్తుండటం అభినందనీయమన్నారు. ఈ వేడుకలకు టీటీడీ సహకారం అందిస్తుండటం గొప్ప విషయమన్నారు. లై ట్లు, పందిళ్ళు, పూల డెకరేషన్ వంటివి ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి చొరవతో టీటీడీ సహకారం అందిస్తుండటం పట్ల కొనియాడారు. ఈ వే డుకలు జరిగే 13 రోజుల పాటు ప్రతి రోజూ వివిధ సాంస్కృతి కార్యక్ర మాలు నిర్వహించనున్నట్లు నిర్వహకులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ వెంకటరత్నం, ఎస్వీ జూపార్కు డైరెక్టర్ మణి యాదవ్, వైఎస్ఆర్సీపీ పంచాయతీ అధ్యక్షులు పానేటి చెంగల్రాయులు, ఇతర నాయకు లు కసాగోపాల్, నాగభూషణం,చెంగల్రాయులు, మునేంద్ర,కెదొరస్వా మి, తదితరులు పాల్గొన్నారు.

## కుప్పంలో ఆహా క్యాంటీన్‌ను ప్రారంభించిన నాయకులు



కుప్పం, సెప్టెంబర్ 6, మనం న్యూస్ : కుప్పం మున్సిపాలి టీలో వైయస్సార్ విగ్రహం వద్ద వైఎస్ఆర్ చేయూత, మరియు వైయస్సార్ ఆసరా ఆర్థిక సహకారంతో, మెప్మా అధర్వంలో ఆహా క్యాంటీన్ ప్రారంభిం చడం జరిగింది. మంచి రుచికరమైన నాణ్యత భోజనం దొ రుకును, ఆహా క్యాంటీన్ జిల్లా పార్లమెంట్ సభ్యులుఎన్. రెడ్డె ప్ప మరియు జిల్లా ఎమ్మె ల్సీ భరత్ మున్సిప ల్ ఛైర్మన్ డా. సుధీర్ మండల కన్వీనర్ హెచ్ఎం మురుగేష్ ప్రారంభించా రు, కార్యక్రమంలో వార్డు కౌ న్సిలర్లు మెప్మా ఆర్పీలు, వైఎస్సార్సీపీ కార్యకర్తలు, నాయకులు పాల్గొన్నారు.

# మండల స్థాయిలో జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో జగనన్నకు చెబుదాం

- 8వ తేదీన చిట్టమూరు మండల కేంద్రంలో జగనన్నకు చెబుదాం



తిరుపతిటౌన్, సెప్టెంబర్ 6, మనం న్యూస్: ఈ నెల 8వ తేదీన చిట్టమూరు మండల కేంద్రంలో జగనన్నకు చెబుదాం కార్యక్రమం నిర్వహించబడుతుంది అని, ఇకపై మండలాలలో జగనన్నకు చెబుదాం కార్యక్రమాన్ని ప్రతి వారంలో బుధవారం, శుక్రవారం జిల్లా కలెక్టర్ స్థాయిలో నిర్వహించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ కే వెంకట రమణ రెడ్డి బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు.కలెక్టర్ వివరిస్తూ 2019వ సంవత్సరం నుండి స్పందన గ్రీవెన్స్ ను జిల్లా కలెక్టర్ ప్రతి సోమవారం జిల్లా ప్రధాన కేంద్రంలో జిల్లా అధికారులతో కలిసి నిర్వహించి ప్రజల నుండి అర్జీలు స్వీకరించే వారని, తర్వాత 9 మే 2023 నుండి జగనన్నకు చెబుదాం అనే మెరుగులు దిద్దిన కార్యక్రమాన్ని ప్రజా సమస్యల పరిష్కారం మరింత నాణ్యతగా జరిగేలా నాలుగు స్థాయిల్లో వాటిని పర్యవేక్షిస్తూ. సీఎం కార్యాలయం, సంబంధిత శాఖల ఉన్నతాధికారి, జిల్లా కలెక్టర్ స్థాయిలో, మండల/ మునిసిపల్ స్థాయిలో పర్యవేక్షణతో ప్రజల సమస్యలను వారి సంతృప్తి మేరకు పరిష్కారం చేసి వారి ప్రతిస్పందన సేకరించడం జరుగుతోందని అన్నారు. జగనన్నకు చెబుదాం కార్యక్రమాన్ని రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపడుతోందని, అత్యున్నత స్థాయిలో సమీక్షిస్తున్నారు అని, జేకేసిలో ప్రజల సమస్యలు నాణ్యతగా, సకాలంలో నిర్దేశిత గడువు లోపు పరిష్కారం కావాలని తెలిపారు. జగనన్నకు చెబుదాం కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్లు మండల కేంద్రంలో నిర్వహించాలని ప్రభుత్వం జి.ఓ సంఖ్య 1775 ను జారీ చేసిందని, అన్ని శాఖల జిల్లా అధికారులు అందరూ ఈ కార్యక్రమానికి హాజరు కావలసి ఉంటుందని అన్నారు. ఆ మేరకు జిల్లాలోని అన్ని మండలాలు కవర్ అయ్యేలా ఈనెల 8 సెప్టెంబర్ 2023 నుండి 5 జనవరి 2024 వరకు మండలాల వారీగా షెడ్యూల్ తయారు చేయడమైనదని దానికి అనుగుణంగా సంబంధిత మండలాల అధికారులు చర్యలు చేపట్టాల్సి ఉంటుందని తెలిపారు. జే కే సి గ్రీవెన్స్ ఏర్పాటు చేసిన ప్రదేశంలో తగినన్ని కంప్యూటర్లు, నెట్ సౌకర్యం, షామియానా, మైక్, కుర్చీలు, త్రాగు నీటి ఏర్పాటు ఉండాలని సంబంధిత ఎంపిడిఓలు, మునిసిపల్ కమీషనర్లు తదనుగుణంగా చర్యలు చేపట్టాలని అన్నారు. మండలం పరిధిలోని అన్ని గ్రామాలలో జగనన్నకు చెబుదాం గ్రీవెన్స్ కార్యక్రమం జరిగే ప్రదేశం వివరాలు ప్రజలకు ముందుగా గ్రామ వార్డు సచివాలయ సిబ్బంది, వాలంటీర్ల ద్వారా ప్రజలకు తెలియజేయాలని సంబంధిత డిఎల్డి వోలు సమన్వయం చేయాలని సూచించారు.8వ తేదీన చిట్టమూరు మండలంలో జగనన్నకు చెబుదాంజిల్లా కలెక్టర్ స్థాయిలో మొట్ట మొదటి జగనన్నకు చెబుదాం కార్యక్రమాన్ని 8వ తేదీ శుక్రవారం చిట్టమూరు మండల కేంద్రంలో నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ తెలిపారు. 8వ తేదీ ఉదయం 10 గంటల నుండి మండలకార్యాలయంలో జరుగుతుందని ఆయన వివరించారు. ప్రజలు తమ సమస్యల పరిష్కారం కొరకు అర్జీలు అందచేయవచ్చని తెలిపారు.

## ఆటో డ్రైవర్ హత్య కేసులో ప్రధాన నిందితుడు అరెస్ట్



పీలేరు, సెప్టెంబర్ 6, మనం న్యూస్: పీలేరు అర్బన్ సిఐ మోహన్ రెడ్డి కథనం మేరకు ఆగస్టు 31వ తారీఖున కోటపల్లి సమీపంలో ఆటో డ్రైవర్ను విషపూరిత సూది గుచ్చి హత్య చేసిన సంఘటన పీలేరులో జరిగింది. మృతుడు సుధాకర్ భార్య అశ్విని ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు వివరాలు పీలేరు ఇందిరమ్మ కాలనీకి చెందిన సుధాకర్ అనే వ్యక్తి ఆటో తోలుతూ జీవనం సాగించేవారు. కిషోర్ అనే వ్యక్తి సుధాకర్ భార్యతో అక్రమ సంబంధం ఉండేదని అది గమనించిన సుధాకర్ కిషోర్ను మందలించాడని సుధాకర్ ప్రాణాలతో ఉంటే తన భార్యతో వ్యవహారాలు కొనసాగు అని తెలిసి పథకం ప్రకారం ఆగస్టు 31 వ తారీఖున ఉదయం ఇందిరమ్మ కాలనీ నుండి సుధాకర్ తన ఆటోలో కుమార్తెను కోటిపల్లి హై స్కూల్ వద్ద వదిలి వెళ్తుండగా ముగ్గురు వ్యక్తులు బస్టాండ్ కి వెళ్లాలని ఆటోలో ఎక్కి కిషోర్ తిరుపతికి చెందిన తన మిత్రులు ప్రసాద్ సునీల్ చందు పాదరసం సైనైట్ కలిపిన సూది ఆటో డ్రైవర్ అయినా సుధాకర్ కు మెడ పైన గుచ్చి హత్య చేశారు. పీలేరు పోలీసులు కేసు నమోదు చేసి విచారణ చేపట్టగా బుధవారం ఉదయం తిరుపతి మార్గంలో కిషోర్ అనే వ్యక్తిని అరెస్టు చేసి విచారించగా నేరాన్ని అంగీకరించడంతో హత్యలో పాల్గొన్న ముగ్గురు పరార్లో ఉన్నారని వారి కోసం ప్రత్యేక సిబ్బందిని ఏర్పాటు చేసి గాలిస్తున్నామని త్వరలో వారిని పట్టుకుని అరెస్ట్ చేస్తామని సి ఐ మోహన్ రెడ్డి తెలిపారు .ఈ కార్యక్రమంలో ఎస్సై నర్సింహులు సిబ్బంది పాల్గొన్నారు

## వెంకటేశ్వరస్వామి ఆలయ నిర్మాణం తొలగింపు

- స్థానికులు అడ్డుకోవడంతో నెలకొన్న ఉద్రిక్తత..
- అధికారుల తీరుపై ఆగ్రహం వ్యక్తం చేస్తూ ఆందోళన



మదనపల్లి క్రైమ్, సెప్టెంబర్ 6, మనం న్యూస్: మదనపల్లి అమ్మ చెరువు మిట్ట వద్ద ప్రభుత్వ భూమిలో ఆలయాన్ని నిర్మిస్తున్నారని భా వించిన రెవెన్యూ అధికారులు ఎక్స్ వేటర్ తో బుధవారం ఆలయ నిర్మాణాన్ని తొలగించారు. దీంతో అక్కడ స్థానికులు అధికారులపై తిర గబడడంతో ఉద్రిక్త వాతావరణం నెలకొంది. పెద్ద ఎత్తున జనాలు గు మికూడి అధికారుల తీరుపై ఆందోళనకు దిగారు. దీంతో రూరల్ పోలీ సులు అక్కడకు చేరుకుని గొడవను అడ్డుకున్నారు. మదనపల్లె మండ లం కోళ్లబైలు పంచాయతీ జగన్ కాలనీ సమీపంలోని గుట్టలో స్థానికులు కొద్దిరోజుల కిందట వెంకటేశ్వర స్వామి ఆలయ నిర్మాణానికి శ్రీకారం చుట్టారు. ఇందులో భాగంగా ఇటీవల విగ్రహ ప్రతిష్ట కూడా చేశారు. అయితే ఆలయాన్ని నిర్మిస్తుండగా రెవెన్యూ అధికారులు నిర్మాణా న్ని అడ్డుకొని ఎక్స్ వేటర్ తో గుడి గోడలను కూల్చి వేశారు. దీంతో స్థానికులు రెవెన్యూ అధికారులతో వాగ్వాదానికి దిగడంతో ఇరువర్గాల మధ్య గొడవ జరిగింది. అనంతరం రెవెన్యూ అధికారులు అక్కడ నుంచి వెళ్లిపోయినప్పటికీ స్థానికులు నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. వెంకటేశ్వరస్వామి ఆలయ నిర్మాణాన్ని తొలగించి హిందువుల మనోభావాలను దెబ్బతీశారని ఆవేదన వ్యక్తం చేశారు. ఆలయ నిర్మాణాన్ని యధావిధిగా కొనసాగించి న్యాయం చేయాలంటూ డిమాండ్ చేశారు.

# భక్తుల్లో ఆత్మస్థైర్యం నింపడానికే చేతికర్రలు

- టీటీడీ ధరకర్మర్తల మండలి అధ్యక్షులు భూమన కరుణాకర్‌రెడ్డి
- అలిపిరిలో భక్తులకు చేతికర్రల పంపిణీ ప్రారంభం



తిరుపతి(టీటీడీ), సెప్టెంబర్ 6, మనం న్యూస్: అలిపిరి నడకమార్గంలో క్రూరమృగాల సంచారం నేపథ్యంలో అనేక భద్రతా చర్యలు తీసుకున్నామని, ఇందులో ఒక చర్యగా భక్తుల్లో ఆత్మస్థైర్యం నింపడానికి చేతికర్రలు అందజేస్తున్నామని టీటీడీ ధరకర్మర్తల మండలి అధ్యక్షులు భూమన కరుణాకర్రెడ్డి తెలిపారు. అలిపిరి పాదాల మండపం వద్ద ఈవో ఎవి. ధర్మారెడ్డితో కలిసి ఛైర్మన్ బుధవారం భక్తులకు చేతికర్రను అందజేశారు. ఈ సందర్భంగా ఛైర్మన్ మీడియాతో మాట్లాడుతూ చేతికర్రతో భక్తులు క్రూరమృగాలతో పోరాడతారని కాదని, చేతిలో కర్ర ఉంటే ఏ జంతువైనా వెనకాడుతుందని శాస్త్రీయ పరిశీలన ద్వారా రుజువైందని చెప్పారు. వేల సంవత్సరాల నుంచి గ్రామాల్లో ప్రజలు పొలాలకు, అడవులకు వెళ్లేటప్పుడు చేతికర్రను ఆసరాగా తీసుకెళ్లడం జరుగుతోందన్నారు. యాత్రికులకు చేతి కర్ర ఇచ్చి టీటీడీ బాధ్యత తీరినట్టు భావించడం లేదని, భక్తులకు గుంపులుగా పంపుతున్నామని, వీరికి సెక్యూరిటీ గార్డు భద్రతగా ఉంటారని, అక్కడక్కడ పోలీసు సిబ్బంది కూడా రక్షణగా ఉంటారని తెలియజేశారు. టీటీడీ చేపట్టిన చర్యల్లో భాగంగా అటవీ ప్రాంతంలో బోనులు ఏర్పాటుచేసి ఇప్పటివరకు నాలుగు చిరుతలను బంధించామని తెలియజేశారు. కర్రల పంపిణీకి సంబంధించి విమర్శలు చేస్తున్న వారిని వారి విజ్ఞతకే వదిలేస్తున్నామని చెప్పారు. చేతికర్రను భక్తులకు ఉచితంగా అందిస్తామని, వీటిని అలిపిరిలో అందజేసి శ్రీ నరసింహస్వామివారి ఆలయం వద్ద తిరిగి తీసుకుంటామని తెలిపారు. టీటీడీ ఈవో ఎవి.ధర్మారెడ్డి మాట్లాడుతూ జులై 2న ఏడో మైలు వద్ద, ఆగస్టు 12న నరసింహస్వామివారి ఆలయం వద్ద జరిగిన ఘటనల నేపథ్యంలో నడక మార్గంలో భక్తుల భద్రత దృష్ట్యా అనేక చర్యలు చేపట్టామన్నారు. 500 కెమెరా ట్రాప్లు ఏర్పాటుచేసి నిత్యం అడవి జంతువుల సంచారాన్ని గుర్తించి వాటిని బందిస్తున్నామని, నడక మార్గం వైపు రాకుండా తగిన చర్యలు చేపడుతున్నామని తెలియజేశారు. భక్తులు సాధు జంతువులు ఆహారం వేయకుండా పండ్ల విక్రయాలను నిలిపివేశామని, ఈ కారణంగా సాధు జంతువుల కోసం క్రూరమృగాలు రావడం లేదని వివరించారు. ప్రస్తుతం తిరుమల శిలాతోరణం వద్ద, ఏడో మైలు వద్ద చిరుతల సంచారాన్ని గుర్తించామన్నారు. ఈ నేపథ్యంలో గాలిగోపురం నుండి వంద మంది భక్తులను గుంపులుగా గోవింద నామస్మరణ చేసుకుంటూ వెళ్లాలని సూచిస్తున్నామని, ప్రతి ఐదు నిమిషాలకోసారి బ్రాడ్ కాస్టింగ్ ద్వారా అటవీ జంతువుల సంచారం, జాగ్రత్తల నుంచి గురించి సమాచారాన్ని తెలియజేస్తున్నామని వివరించారు. భక్తుల భద్రత కోసం అటవీశాఖ ప్రత్యేకంగా వందమంది సిబ్బందిని నియమించుకుందని, వారు కూడా విధులు నిర్వహిస్తున్నారని చెప్పారు. ప్రస్తుతం 12 ఏళ్ల లోపు పిల్లలను మధ్యాహ్నం రెండు గంటల వరకు మాత్రమే అనుమతిస్తున్నామని, ఘాట్ రోడ్లలో ఉదయం 6 నుండి సాయంత్రం 6 గంటల వరకు మాత్రమే ద్విచక్ర వాహనాలను అనుమతిస్తున్నామని ఈవో తెలియజేశారు. అలిపిరి నడక మార్గం రిజర్వ్ ఫారెస్ట్ లో ఉందని, ఇక్కడ ఇనుప కంచె వేయడానికి కేంద్ర అటవీ శాఖకు, వైల్ లైఫ్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఇండియాకు ప్రతిపాదనలు పంపామని, వారు తగిన డిజైన్లతో అంగీకారం తెలిపితే కంచె నిర్మిస్తామని తెలిపారు. చేతికర్రు కోసం అడవిని నాశనం చేయడం లేదని, పది వేల కర్రు మాత్రమే తీసుకున్నామని, ఇందుకోసం రూ. 45 వేలు ఖర్చు అయిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో టీటీడీ జెఈవో వీరబ్రహ్మం, సివిఎస్వో నరసింహకిషోర్, ఎస్వీబీసీ సిఈవో షణ్ముఖ్ కుమార్, ఎస్ఇ-2 జగదీశ్వర్రెడ్డి, టీటీడీ డిఎఫ్వో శ్రీనివాస్,తిరుపతి డిఎఫ్వో సతీష్ తదితరులు పాల్గొన్నారు.

# జగనన్న ఆరోగ్య సురక్ష క్యాంపెయిన్ ఈ నెల 15న ప్రారంభం

- జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం మెడికల్ క్యాంపు సెప్టెంబర్ 30 నుండి ప్రారంభం : కలెక్టర్



తిరుపతి,సెప్టెంబర్ 6, మనం న్యూస్: క్షేత్రస్థాయిలో వివిధ రకాల వ్యాధుల గుర్తింపు కొరకు వాలంటీర్లు ఏఎన్ఎం గృహ సందర్శన చేయాల్సి ఉంటుందని, జగనన్న ఆరోగ్య సురక్ష క్యాంపెయిన్ తేదీలు తదితర వివరాలు వాలంటీర్లు తెలిపేలా ఉండాలని, ఏ ఎన్ ఎం లు గృహ సందర్శనలో అవసరమైన వారికి పరీక్షలు నిర్వహించి రిపోర్టులు క్యాంపెయిన్ నాటికి డాక్టర్ల కు అందుబాటులో ఉండేలా సిద్ధం చేయాలని, జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం మెడికల్ క్యాంప్ లు క్షేత్ర స్థాయిలో ఈ నెల సెప్టెంబర్ 30 నుండి ప్రారంభం అవుతాయని ఈ కార్యక్రమం ముఖ్య లక్ష్యం వ్యాధులను ముందుగానే గుర్తించి వాటికి మెడికల్ క్యాంపులు నిర్వహించి చికిత్స అందించడం, అవసరమైతే రెఫరల్ హాస్పిటల్ కు పంపి ఆరోగ్యశ్రీ అనుసంధానం చేయడం ద్వారా ప్రజల మెరుగైన ఆరోగ్యం కొరకే అని, జిల్లా కలెక్టర్ కే వెంకట రమణ రెడ్డి అన్నారు. బుధవారం ఉదయం జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం కు సంబంధించి సిఎం క్యాంపు కార్యాలయం నుండి స్పెషల్ సిఎస్ పూనమ్ మాలకొండయ్య, రాష్ట్ర ప్రభుత్వ ఆరోగ్య శాఖ స్పెషల్ సిఎస్ కృష్ణబాబు తదితరులు వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించగా కలెక్టర్, జెసి డికె బాలాజీ, వైద్య ఆరోగ్య శాఖ అధికారులు సంబంధిత అధికారులతో కలిసి స్థానిక కలెక్టర్ బంగ్లా నుండి హాజరయ్యారు. ఈ సందర్భంగా వైద్య ఆరోగ్య శాఖ స్పెషల్ సిఎస్ మాటాడుతూ మొదట సెప్టెంబర్ 15 నుండి క్షేత్రస్థాయిలో గృహ సందర్శన పరిశీలన అనంతరం ఈనెల 30 నుంచి క్షేత్రస్థాయిలో వివిధ ప్రాంతాలలో ఆరోగ్య సురక్ష క్యాంపులు నిర్వహించాలని ఇందుకు సంబంధించి అన్ని ఏర్పాట్లు చేయాల్సి ఉంటుందన్నారు. ఈ కార్యక్రమానికి సంబంధించి వివిధ కమిటీలతో పాటు ఆంధ్రప్రదేశ్ వైద్య విధాన పరిషత్ నుంచి ప్రత్యేక డాక్టర్లు, ఆరోగ్యశ్రీ కి సంబంధించిన డాక్టర్లు కూడా పాల్గొంటారని, ఈ కార్యక్రమం ద్వారా గ్రామీణ మరియు పట్టణ ప్రాంతాలలో వ్యాధిగ్రస్తులను గుర్తించేందుకు మూత్ర, రక్త పరీక్షలు మరియు ఈసీజీ లాంటి పరీక్షలు నిర్వహించి వారికి కావాల్సిన వైద్య సహాయంతో పాటు మందులు కూడా ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమానికి విస్తృత ప్రచారం క్షేత్రస్థాయిలో కల్పించాలని ఈ సందర్భంగా ఆయన అన్నారు. ఈ కార్యక్రమం మార్గదర్శకాలు పంపడం జరిగిందని దాని మేరకు జిల్లాలలో మండల, మునిసిపాలిటీ వారీగా షెడ్యూల్ ఏర్పాటుతో ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలని మార్గదర్శకాలు అనుసరించి ఏర్పాట్లు చేయాలని సూచించారు. ఈ సందర్భంగా విసి అనంతరం అధికారులతో కలెక్టర్ మాట్లాడుతూ క్షేత్ర స్థాయిలో వ్యాధులను ముందుగానే గుర్తించి వాటికి మెడికల్ క్యాంపులు ఏర్పాటు చేసి చికిత్స అందించడం, అవసరమైతే రెఫరల్ హాస్పిటల్ లకు పంపడం, ఆరోగ్యశ్రీ అనుసంధానం ద్వారా చికిత్స అందించడం అని ప్రజల ఆరోగ్యం కొరకే ఈ కార్యక్రమం అని తెలిపారు. మండల స్థాయిలో ఎంపీడీవోలు, తాసిల్దార్లు, డాక్టర్లు, సిడిపిఓ లతో కమిటీ ఏర్పాటు చేయడం జరుగుతుందని, అదేవిధంగా జిల్లా స్థాయిలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి,డి సి హెచ్ ఎస్, గ్రామ వార్డు సచివాలయాల జిల్లా అధికారి మరియు వైయస్సార్ ఆరోగ్యశ్రీ అధికారులతో కమిటీ ఏర్పాటు ఉంటుందని తెలిపారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ కార్యక్రమంలో డిపిఓ రాజశేఖర్ రెడ్డి జిల్లా శిశు సంక్షేమ శాఖ అధికారిని జయలక్ష్మి, డీఈవో వి శేఖర్, డిపిఎంఓ శ్రీనివాసులు, జిల్లా ఆరోగ్యశ్రీ సమన్వయకర్త రాజశేఖర్ రెడ్డి జిల్లా గ్రామ వార్డు సచివాలయ అధికారిని సుశీల దేవి తదితరులు పాల్గొన్నారు.

## సమస్యల సత్వర పరిష్కారానికి గడప గడప

కుప్పం, సెప్టెంబర్ 6, మనం న్యూస్ : కుప్పం మునిసిపాలిటీ కి సంబంధించి స్థానిక సమస్యల సత్వర పరిష్కారానికి గడప గడపకు కార్యక్రమం చేపట్టినట్టు ఎమ్మెల్సీ భరత్ పేర్కొన్నారు ఈ సందర్భంగా ఎమ్మెల్సీ భరత్ మునిసిపాలిటీ లో 4 వార్డు కమత మూరు లోఇంటింటికి వెళ్ళి పథకాల లబ్ధిపై ఆరాతీసి ప్రతి కుటుంబానికి జరిగిన మంచిని వివరించారు భరత్ వార్డు లలో పర్యటించి ప్రజలు సమస్యలను అడిగి తెలుసు కొన్నారు సంక్షేమ ప్రదాత జగనన్నఅని తెలిపారు జగనన్న సంక్షేమ పథకాలను ప్రజలకు వివరిస్తూ అర్హత ఉండి పథకాలు అందని లబ్ధిదారులకు వెంటనే ప్రభుత్వ పథకాలు అందేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు ఆదేశించారుఈ కార్యక్రమంలో మునిసిపల్ చైర్మన్ సుదీర్, మునిసిపల్ సాయి అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఇస్కాన్ మందిరంలో శ్రీ కృష్ణ జన్మాష్టమి వేడుకలు

- టీటీడీ మైదానంలో గురువారం 11 గంటలకు మహా సంకాభిషేకం




తిరుపతి, సెప్టెంబర్ 6, మనం న్యూస్ : స్థానిక ఇస్కాన్ మందిరంలో సెప్టెంబర్ 7,8 తేదీలలో శ్రీ కృష్ణ జన్మాష్టమి వేడుకలు భక్తి శ్రద్ధలతో నిర్వహించనున్నామని. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని శ్రీ రాధా గోవిందజి కృపకు పాత్రులు కావాలని ఇస్కాన్ మందిర అధ్యక్షులు రేవతి రమణ ప్రభుపిలుపునిచ్చారు.తిరుపతిలో అంతర్జాతీయ కృష్ణ చైత న్య సంఘం అధ్వర్యంలో గల శ్రీ శ్రీ రాధా గోవింద కమల మందిరంలో శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలను సెప్టెంబర్ 7, 8వ తేదీలలో ఘనంగా నిర్వహించ ఉన్నారు. ఈ సందర్భంగా ఇస్కాన్ మందిర అధ్యక్షులు రేవతి రమణ ప్రభూజి విలేకరుల సమావేశం నిర్వహించారు. సమావేశంలో ఆయన మాట్లాడుతూ సెప్టెంబర్ 7వ తేదీన గురువారం ఉదయం 4:30గంటలకు మంగళ హారతి , తులసి పూజ నరసింహ కీర్తనతోతో కృష్ణ జన్మాష్టమి వేడుకలు ప్రారంభమవుతాయని తెలిపారు. సాయంత్రం 6 గంటలకు టీటీడీ మైదానంలో సాంస్కృతిక కార్యక్రమాలు ఉంటాయని అన్నారు. రాత్రి 11 గంటలకు శంకాబిషేకం ఉంటుందని అలాగే సెప్టెంబర్ 8వ తేదీన శుక్రవారం ఇస్కాన్ సంస్థాపకచార్యులు శ్రీల భక్తి వేదాంత స్వామి ప్రభుపాదుల 127వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా ఉదయం 11 గంటలకు మహాసంకాభిషేకము ఉంటుందని అన్నారు. 12 గంటలకు ప్రభుపాదుల లీలామృతంపై ప్రత్యేక ప్రవచనం ఉంటుందని ఈ కార్యక్రమంలో భక్తులందరూ పాల్గొని శ్రీకృష్ణుని ఆశీర్వచనాలు పొందాలని కోరారు. ఈ కార్యక్రమంలో రూపేంద్ర దాస్ , లీల పారాయణ ప్రభు లు పాల్గొన్నారు.

## సీనియర్ జర్నలిస్టు నాథముని యాదవ్ మృతి బాధాకరం

- నేటి యువ జర్నలిస్టులకు ఆయన ఆదర్శం
- రూ.10వేల ఆర్థిక సాయం
- రాష్ట్ర ఒబిసి ఫోరం కన్వీనర్ బడి సుధాయాదవ్



తిరుపతి రూరల్, సెప్టెంబర్ 6, మనం న్యూస్: ఎంతో మంది నేటితరం జర్నలిస్టులకు సీనియర్ జర్నలిస్టు ఆవుల నా థముని యాదవ్ ఆదర్శమని రాష్ట్ర ఒబిసి ఫోరం కన్వీనర్ బడి సుధాయాదవ్ అన్నారు. బుధవారం నాథముని యాదవ్ గుం డె పోటుతో మృతి చెందారు. సమాచారం తెలుసుకున్న బడి సుధాయాదవ్ ఆయన స్వగ్రామం చంద్రగిరి మండలం, పన పాకంలో చేరుకుని నాథముని భౌతిక కాయానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. నేటి యువ తరం జర్నలిస్టులకు ఆయ న ఆదర్శమని కొనియాడారు. కుటుంబ సభ్యులకు రూ. 10 వేలు ఆర్థిక సాయం అందించారు. ఆయన మృతికి తీవ్ర సం తాపం వ్యక్తం చేస్తూ, వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి ని తెలియజేశారు.

## చెన్నై -షిర్డీ సాయినగర్ ఎక్స్‌ప్రెస్ కుప్పం రైల్వే స్టేషన్‌లో నిలుపుదల



కుప్పం, సెప్టెంబర్ 6, మనం న్యూస్ : కుప్పం మునిసిపాలిటీ కి సంబంధించి రైల్వే స్టేషన్లో బుధవారం ఎంపీ రెడ్డప్ప, ఎమ్మెల్సీ భరత్ చేతుల మీదుగా చెన్నే- షిర్డీ సాయినగర్ ఎక్స్ప్రెస్ రైలును పూజలు చేసి పచ్చ జెండా ఊపి ప్రారంభించడం జరిగింది. ఈ సందర్భంగా ఎంపీ రెడ్డప్ప మాట్లాడుతూ కుప్పం నియోజకవర్గ ప్రజలు సాయి బాబా భక్తులు ఎన్నో ఏళ్లుగా ఎదురుచూస్తున్న షిర్డీ ఎక్స్ప్రెస్ బుధవారం కుప్పంలో స్టాపింగ్ పట్ల కుప్పం ప్రజలకు ఎంతో సౌకర్యంగా ఉందన్నారు. అదేవిధంగా షిర్డీ ఎక్స్ప్రెస్ కుప్పం స్టాపింగ్ కోసం సాయి మాత సేవ ట్రస్ట్ వ్యవస్థాపకులు జగదీష్ బాబు రైల్వే అధికారులకు, మంత్రులకు కలిసి ఆయన విజ్ఞప్తి చేయడం జరిగిందని. రైలు స్టాపింగ్ చేసిన ఆయన కృషికు ఎంపీ అభినందించారు. కుప్పంలో స్టాపింగ్ కు ఆయన ముఖ్య కారణమని ఆయనకు ప్రజల రుణపడి ఉండాలన్నారు. ఈ సందర్భంగా జగదీష్ బాబు మాట్లాడుతూ కుప్పం ప్రజలు మరియు పరిసర ప్రాంత ప్రజలు మరియు భక్తులు ఈ అవకాశాన్ని శ్రీ షిరిడి సాయిబాబా ఇచ్చిన అదృష్టంగా అపూర్వ అవకాశంగా భావించి ఎక్కువ సంఖ్యలో శిరిడీకి ప్రయాణం చేయాలని సాయిబాబా దర్శనం చేసుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ డాక్టర్ సుదీర్, ఎంపీపీ అశ్విని, కౌన్సిలర్లు తదితరులు పాల్గొన్నారు.

## రెడ్డి జాతి ఐక్యతే రెడ్డి జేఏసీ లక్ష్యం

- రెడ్డి జేఏసీ రాష్ట్ర అధ్యక్షుడు శివకుమార్ రెడ్డి



లేపాక్షి, సెప్టెంబర్ 6, మనంన్యూస్ : రాష్ట్ర వ్యాప్తంగా రెడ్ల ఐక్యతతో పాటు రెడ్డి జేఏసీని బలోపేతం చేయడమే తమ లక్ష్యమని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అధ్యక్షుడు విప్పల శివకుమార్ రెడ్డి తెలిపారు. హిందూపురం పట్టణంలోని రెడ్డి జేఏసీ కార్యాలయంలో రెడ్డి జేఏసీ అధ్యక్షుడు వెంకటేష్ రెడ్డి అధ్యక్షతన జరిగిన రెడ్డి జేఏసీ క్రియాశీలక సభ్యుల సమావేశానికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర అధ్యక్షుడు విప్పల శివకుమార్ రెడ్డి రాష్ట్ర ప్రధాన కా ర్యదర్శి కమటం శేషాద్రి రెడ్డి, మున్సిపల్ వైస్ చైర్మన్ బలరాం రెడ్డి, లేపా క్షి ఎంపీటీసీ అంజన రెడ్డి, లేపాక్షి జెడ్పిటిసి శ్రీనివాస రెడ్డి, చెర్లోపల్లి ఎంపీ టీసీ నారాయణరెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షుడు వి ప్పల శివ కుమార్ రెడ్డి మాట్లాడుతూ.. రాష్ట్రవ్యాప్తంగా 26 జిల్లాల అధ్యక్షు లతో పాటు బలమైన రెడ్డి జేఏసీ కమిటీలను ఏర్పాటు చేస్తున్నట్లు, రెడ్ల ఐక్యత ఆర్థిక అభివద్దే లక్ష్యం అని రాష్ట్రంలోని ప్రతి జిల్లాలలోను రెడ్డి కా ర్యాలయాలను ఏర్పాటు చేస్తామని తెలిపారు. ఈసందర్భంగా జిల్లా రెడ్డి జేఏసీ బలోపేతంపై కమిటీకి దిశా నిర్దేశం చేశారు. హిందూపురం మున్సి పాలిటీ వైస్ చైర్మన్ బలరాంరెడ్డి మాట్లా డుతూ.. పార్టీలకు అతీతంగా మన రెడ్ల ఐక్యతను చాటుకోవాలని ప్రతి పేదవాన్ని ఆదుకునే దిశగా రెడ్డి జేఏసీ ముందుకు నడవాలని ఈ రెడ్డి జేఏసీకి మా పూర్తి సహకారం అందిస్తామ ని తెలి యజేశారు.అనంతరం రెడ్డి జేఏసీ సత్యసాయి జిల్లా హిందూపురం నియోజకవర్గ రెడ్డి జేఏసీ గౌరవ అధ్యక్షునిగా లేపాక్షి మండల ఉపా. ద్యక్షుడు అంజన రెడ్డిని, రెడ్డి జేఏసి లేపాక్షి మండల అధ్యక్షునిగా గలిబిపల్లి బోర్ల అంజనరెడ్డిని, రెడ్డి జేఏసి లేపాక్షి మండల కార్య దర్శిగా శ్యామ్ ప్రసాద్ రెడ్డిని ఈ కమిటీలో ఏకగ్రీవంగా ఎన్ను కోవడం జరిగింది. ఈ కార్యక్రమం లో రాష్ట్ర రెడ్డి జేఏసీ నాయకులు, రెడ్డి భాందవ్యులు పాల్గొన్నారు.

## కీచులాటలు వీడండి.. అభివృద్ధి చేపట్టండి



- జిల్లా సీపీఎం నాయకులు వినతి

బళ్లారి, సెప్టెంబర్ 06, మనం ప్రతినిధి : ఎంత విశ్వాసంతో ఎన్నిక ల్లో కాంగ్రెస్ పార్టీకి ప్రజలు పట్టం కడితే, జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రతి నిధులు అభివద్ధి సంక్షేమ పథకాలు చేపట్టాల్సింది పోయి ప్రతిష్టలతో ప్ర తిపక్షాలను విమర్శిస్తూ కాలయాపన చేయడం సరికాదని సిపిఎం పార్టీ నాయకులు పేర్కొన్నారు. మంగళవారం పత్రిక భవన్లో ఏర్పాటుచేసిన వి లేకరుల సమావేశంలో ఆ పార్టీ జిల్లా నాయకుడు సత్యబాబు మాట్లాడు తూ. ప్రజలు విశ్వాసంతో కాంగ్రెస్ పార్టీకి రాష్ట్రంలో పట్టం కట్టారని, ప్రజ ల సంక్షేమంతో పాటు వివిధ అభివద్ధి పథకాలను నిరంతరంగా చేయా ల్సింది పోయి అనవసర రాద్ధాంతం చేస్తూ కాలయాపన చేయడం సరికా దన్నారు. జిల్లాలో పలు ప్రజా సమస్యలు పేరుకుపోయాయని, సకాలంలో వర్షాలు లేకపోవడంతో జిల్లాలో రైతాంగం అవస్థలు పడుతున్నారని, అం దుకోసం వ్యవసాయ రుణమాఫీ, పనికి ఆహార పథకం లాంటి ప్రణాళి కను సమర్ధవంతంగా జిల్లా ప్రజలకు అందించాల్సిన బాధ్యత రాష్ట్ర మంత్రిగా బాధ్యతలు తీసుకున్న బి.నాగేంద్ర, సిటీ ఎమ్మెల్యే నారా భరత్ రెడ్డిలపై ఉందన్నారు. కేఆర్పీపీ నాయకులకు కౌంటర్లు ఇస్తూ కాలం గడపడం కన్నా పెండింగ్లో ఉన్న పలు పండ్ల ను పూర్తి చేసినందుకు కషి చేయాలి అ న్నారు. అనంతరం మరో నాయకుడు శివశంకర్ మాట్లాడుతూ.. జిల్లాలో కరువు తాండవ మాడుతోందని పేద రైతులను ఆదుకునేది కోసం నాయ కులు శ్రమించాలన్నారు. పెండింగ్లో ఉన్న రాయల్సర్కిల్ టవర్ క్లాక్, వి విధ జాతీయ రహదారుల మరమ్మతులకు, పేద విద్యా ర్థులకు అందించే స్కాలర్షిప్ల, హాస్టల్లో సమస్యల పరిష్కారానికి ప్రజా నాయకులు పనిచేయా లని తెలిపారు. అనవసర కాలయాపనతో ఎన్నికైన ప్రజాప్రతినిధులు గడిపితే రాబోవు ఎన్నికల్లో ప్రజలు తగిన గుణపాఠం వీరికి చెప్తారనిచెప్పారు. విలేకరుల సమావేశంలో ఇతర నాయకులు పిఆర్ వెంక టేష్, చంద్ర కుమారి పాల్గొన్నారు.

## సీనియర్ రిపోర్టర్ నాదముని యాదవ్ గుండె పోటుతో మృతి

- తుడా ఛైర్మన్ చెవిరెడ్డి మోహిత్ రెడ్డి నివాళులు
- లక్ష రూపాయలు ఆర్థిక సాయం అందజేత



చంద్రగిరి, సెప్టెంబర్ 6, మనం న్యూస్: చంద్రగిరి మండలంలో వివిధ వార్తా పత్రికలలో సీనియర్ రిపోర్టర్ గా పనిచేస్తున్న ఆవుల నా దముని యాదవ్ బుధవారం గుండెపోటుతో ఆకస్మికంగా మృతి చెం దారు. సమాచారం తెలుసుకున్న తుడా ఛైర్మన్,టిటిడి పాలకమండలి సభ్యులు, చెవిరెడ్డి మోహిత్ రెడ్డి మృతుని స్వగ్రామం పనపాకం పేట కు చేరుకుని ఆయన భౌతిక కాయానికి పూల మాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం నాదముని యాదవ్ అన్న కుమారుడు చిట్టి బాబు యాదవ్ తోపాటు కుటుంబ సభ్యులకు సంతాపం వ్యక్తం చేసి ఓదార్చారు. లక్ష రూపాయలు ఆర్థిక సాయంఆవుల నాదముని యాద వ్ మృతి ఆ కుటుంబానికి తీరని లోటని, ఆయన పవిత్ర ఆత్మకు శాంతి కలగాలని చెవిరెడ్డి మోహిత్ రెడ్డి ప్రార్థించారు.అనంతరం ఆ కుటుంబ సభ్యులకు లక్ష రూపాయలు ఆర్థిక సాయం చేశారు.ఆ కు టుంబానికి అండగా నిలిచి అన్ని విధాలా ఆదుకుంటామని హామీ ఇ చ్చారు. మోహిత్ రెడ్డి తోపాటు పానేటి చెంగల్రాయులు, ఆవులఢిల్లీ శ్వర్, అమాసనాగేశ్వరావు, అజయ్, దూర్వాసులు, పాల్గొన్నారు.

# ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు అందుకున్న జీవ శాస్త్ర ఉపాధ్యాయుడు



గోరంట్ల, సెప్టెంబర్ 06, మనం న్యూస్: ఉపాధ్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకొని మంగళవారం శ్రీ సత్యసాయి జిల్లా కలెక్టర్ అరుణ్ బా బు చేతుల మీదుగా జిల్లాలోని ప్రతి పాఠశాలలోని ఉపాధ్యాయులను గు ర్తించి వారికి అవార్డులు అందజేశారు. జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా ఉ త్తమ ఉపాధ్యాయ అవార్డును అందుకున్న వారిలో మండల పరిధిలోని పులేరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విధులు నిర్వహిస్తున్న జీవశా స్త్ర ఉపాధ్యాయులు బైపిరెడ్డి జిల్లా కలెక్టర్ అరుణ్బాబు చేతుల మీదుగా మంగళవారం ఉత్తమ ఉపాధ్యాయ అవార్డును అందుకున్నారు. ఈ సం దర్భంగా ఉపాధ్యాయ అవార్డు గ్రహీత బైపరెడ్డి మాట్లాడుతూ.. ఉపాధ్యా య దినోత్సవం రోజు ఈ అవార్డు అందుకోవడం నాకు చాలా సంతో షంగా ఉందని, ప్రతి విద్యార్థికి విద్య పట్ల మక్కువ పెంచుకునే విధంగా విద్యార్థులను తీర్చిదిద్దే దిశగా పయనిస్తానని ఆయన తెలిపారు. ఈ అ వార్డు అందుకునేందుకు సహకరించిన మండల విద్యాశాఖ అధికారికి, నాతోటి ఉపాధ్యాయులకు, నేను ఎంతో రుణపడి ఉంటానని బైపిరెడ్డి తె లిపారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు దామోదర్ రెడ్డి మాట్లాడు తూ. సమాజంలో ఎంతో మందికి విద్యాబుద్ధులు నేర్పుతూ నవ సమా జ శ్రేయస్సు ఉపయోగపడే విధంగా విద్యార్థినీ విద్యార్థులు చేయడంలో ఉపాధ్యాయుల పాత్ర చాలా విలువైందని, మండల ఉత్తమ ఉపాధ్యా యుడిగా భయపరెడ్డి అవార్డును అందుకోవడం చాలా సంతోషంగా ఉం దని దామోదర్ రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా పలువురు మండల ఉ పాధ్యాయులు, ప్రజలు భయపరెడ్డికి అభినందనలు తెలిపారు. పరిగి మండలం కోనాపురం గ్రామం హిందీ ఉపాధ్యాయులైన ఎఫ్సిబా గ్రేసి ఎన్నికయ్యారు. మంగళవారం ఆమె కలెక్టర్ అరుణ్బాబు చేతుల మీదు గా అవార్డును అందుకున్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. ఉపా ధ్యాయ దినోత్సవం రోజు ఈ అవార్డు అందుకోవడం నాకు చాలా సం తోషంగా ఉందని, ప్రతి విద్యార్థికి విద్య పట్ల మక్కువ పెంచుకునే విధం గా విద్యార్థులను తీర్చిదిద్దే దిశగా పయనిస్తానని ఆయన తెలిపారు. ఈ అవార్డు అందుకునేందుకు సహకరించిన మండల విద్యాశాఖ అధికారికి, నాతోటి ఉపాధ్యాయులకు, నేను ఎంతో రుణపడి ఉంటానని బైపిరెడ్డి తెలిపారు.

## బీజేపీ రైతు మోర్చా నేతత్వంలో రేపు ప్రతిఘటనలు



బళ్లారి, సెప్టెంబర్ 06, మనం ప్రతినిధి : అధికారంలో ఉన్న కాంగ్రెస్ పా ర్టీ రైతు వ్యతిరేక విధానాలకు నిరసనగా భారతీయ జనతా పార్టీ రైతు మోర్చా నేతత్వంలో రాష్ట్రవ్యాప్తంగా ఈనెల 8వ తేదీ తాలూకా కార్యా లయం ఎదుట ధర్నా నిర్వహించి ప్రభుత్వానికి వినతిపత్రం సమర్పిం చనున్నట్లు మాజీ మం త్రి బిజెపి నాయకుడు బి.శ్రీరాములు పేర్కొ న్నారు. బుధవారం బిజెపి జిల్లా కార్యాలయంలో విలేకరులను ఉద్దేశించి ఆయన మాట్లాడారు. అబద్ధపు వాగ్దా నాలతో రాష్ట్రంలో అధికారాన్ని చేపట్టిన కాంగ్రెస్ ఎలాంటి అభివద్ధి సంక్షేమ పథకాలను సమర్థవంతంగా చేపట్టకపోవడం విచారకరమన్నారు. గ్యారెంటీ కా ర్డుతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ రైతుల సమస్యలు,సామాన్య ప్రజల అవ స్థలు గ్రామీణ ప్రాంతాల అభివద్ధి తాగు సాగునీటి సమస్యలు పరిష్క రించడం లో ఘోరంగా విఫలత చెందిందన్నారు. వివిధ కారణాలతో రాష్ట్రంలో ఆత్మహ త్యలకు పాల్పడిన రైతు కుటుంబాలను పరామర్శించి ఆదుకోవా ల్సింది పోయి వ్యవసాయ శాఖ మంత్రి బాధ్యతారహితంగా ప్రకటనలు ఇవ్వడం ఎంత స మంజసం అని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రజలు అన్ని విషయాలను గమనిస్తు న్నట్టు రాబోయే లోక్సభ ఎన్నికల్లో వీరికి తగిన గుణపాఠం చెబుతారన్నారు. రాష్ట్రంలో సాగునీటి కోసం రైతాంగం అల్లాడిపోతుంటే ఐదువేల క్యూసెక్కుల సాగునీరు కావేరి జలాశయం నుండి తమిళనాడు రాష్ట్రానికి ఇచ్చిన వీరిని రాష్ట్ర రైతాం గం ఎప్పటికీ క్షమించదన్నారు. రాష్ట్రంలో లాటరీ ప్రభుత్వం నడు స్తుందని ఎలాంటి పోరాటాలు చేయని వారు లాటరీ మంత్రులుగా కొనసాగు తున్నార న్నారు. ఈ సందర్భంగా విలేకరుల సమావేశంలో ఎమ్మెల్సీ సతీష్, మాజీ ఎమ్మెల్యే గాలి సోమశేఖర్ రెడ్డి, బిజెపి జిల్లా అధ్యక్షుడు మురారి గౌడ, రైతు మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎస్.గురు లింగన్ గౌడ, ప్రకాష్ రెడ్డి, డాక్టర్ మహిపాల్, బిజెపి మీడియా ఇన్చార్జ్ రాజీవ్ తొగరిల తోపాటు పలు వురు బిజెపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## కృష్ణ.. కృష్ణ.. హరే.. హరే.. కన్నుల పండువగా కృష్ణాష్టమి



- ఆకట్టుకున్న సంస్కృతికాలు



ముదిగుబ్బ, సెప్టెంబర్ 6, మనంన్యూస్ : కష్ణ.. కష్ణ.. హరే.. హరే.. హ రే.. హరే.. కష్ణ.. కష్ణ అంటూ భక్తులు పరవశించిపోయారు. శ్రీ కష్ణుని గీతలా పనలు చేస్తూ శ్రీ కష్ణుని ప్రతిమకు పెద్ద ఎత్తున కొబ్బరికాయలు కొట్టి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా చేపట్టిన పలు సంస్కతిక కార్యక్రమాలు భక్తులకు పులకింపజేసాయి. కష్ణాష్టమి వేడుకల ను పురస్కరించుకొని ముది గుబ్బలో మండల అధ్యక్షులు గొడ్డుమర్రి ఆదినారాయణ ఆధ్వర్యంలో కన్నుల పండువగా సాగింది. స్థానిక సొసైటీ ఆవరణంలో ప్రతి ఏటా ఎంతో ఘనంగా నిర్వహించే కష్ణాష్టమి వేడుకల కు ఇసుక వేస్తే రాలనంతగా జనం ఆవరణంలో కిక్కిరిసిపోయారు. ఈ సందర్భంగా చిన్ని కష్ణులు వేసిన వేషధారణ అందరి చూపూ అటు వైపు మరల్చింది. అంటే కాకుండా పాఠశాల విద్యార్థినులు చేసిన పలు సాంస్కతిక కార్యక్రమాలు, గీతాలాపనలు, సామూహిక నత్య ప్రదర్శన లతో భక్తుల్లో మరింతగా భక్తి భావం ఉప్పొంగింది. రెండు రోజులపాటు జరిగే కార్యక్రమానికి ముదిగుబ్బ మండల వ్యాప్తంగా అన్ని గ్రామాల నుండి భక్తులు పాల్గొని వేడుకలను కనులరా వీక్షి క్షించారు. ఈ సందర్భంగా విచ్చేసిన భక్తాదులకు అన్నదానం నిర్వహించి తీర్థ ప్రసాదాలు అందించారు.

### వేడుకలకు హాజరైన ఎమ్మెల్యే

కష్ణాష్టమి వేడుకలకు ధర్మవరం ఎమ్మెల్యే వెంకటరామిరెడ్డి హాజర య్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యేను ఎంపిపి ఆదినారాయణ, జెడ్పిటిసి సభ్యుడు తిరుమల సేవే నాయక్, ఎంపిటిసి సభ్యుడు వరలక్ష్మి భాస్కర్ తదితర వైసిపి నాయకులు పాల్గొన్నారు.

## ప్రజా స్పందన చూసి ఓర్వలేకనే యువగళంపై దాడి

- యువగళం వాలంటీర్లపై అక్రమ కేసులు బనాయించడం సిగ్గుచేటు
- జగన్ సర్కార్ దీనికి నైతిక బాధ్యత వహించాల్సిందే
- తిరుపతి పార్లమెంట్ అధ్యక్షులు గొల్ల నరసింహ యాదవ్



తిరుపతి, సెప్టెంబర్ 6, మనం న్యూస్: తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ బాబు ఉన్నత ఆశయంతో చేపట్టిన యు వ గళం పాదయాత్రకు వస్తున్న అనూహ స్పందన చూసి ఓర్వలేని వైసీపీ మూకలు దాడికి తెగబడ్డాయనీ..,ఇది అప్రజాస్వామికమని తిరుపతి పార్ల మెంటు అధ్యక్షుడు గొల్ల నరసింహ యాదవ్ జగన్ ప్రభుత్వ తీరుపై మం డిపడ్డారు. బేతపూడి యువగళం క్యాంప్ సైట్ పై అర్ధరాత్రి పోలీసుల దాడి చేసి వాలంటీర్లను అరెస్ట్ చేయడంపై తిరుపతి పార్లమెంట్ అధ్యక్షు లు నరసింహ యాదవ్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. తిరుపతి పార్లమెం టు కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడా రు. 205 రోజులుగా టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేశ్ యు వగ ళం పాదయాత్రకు రక్షణగా నిలుస్తున్న వాలంటీర్ల అరెస్ట్ దేనికి సంకే తం అని అనుమానం వ్యక్తం చేశారు. వాలంటీర్లను తప్పించి తమ అభి మా న యువ నేత లోకేష్ బాబుకు ముప్పు కలిగించేందుకు వైసిపి కుట్ర ఏమై నా పన్నుతోందా అన్న అనుమానాలు తమకు కలుగుతున్నాయని ఆందో ళన వ్యక్తం చేశారు. యువగళం శ్రేణులపై దాడి చేసి అక్రమ కేసులు పెట్టి అరెస్ట్ చేయడం జగన్ రెడ్డి సైకో తత్వానికి అద్దం పడుతోందని వ్యా ఖ్యా నించారు. యువగళం పాదయాత్రకు అన్ని వర్గాల ప్రజల నుంచి వ స్తు న్న విషేశ స్పందనను చూసి ఓర్వలేకనే జగన్ సర్కార్ అక్రమ కేసుల తో ఆటంకాలు సృష్టిస్తోందని తెలియజేసిన నరసింహ యాదవ్, వైసీపీ ది గ జార్చుడుతనానికి ఇది నిదర్శనమని, దుయ్యబట్టారు. సీఎం జగన్ లం డన్ పర్యటనలో ఉన్నప్పటికీ ఆయనకు యువగళమే గుర్తుస్తోందన్నారు. కొందరు పోలీసు అధికారులు వైసీపీ నేతలకు సహకరిస్తూ ప్రజాస్వామ్యా నికి మాయని మచ్చలా మారారని ఆరోపించారు. రాజ్యాంగం కల్పించిన హక్కులకు విఘాతం కల్పిస్తున్న పోలీసులపై ప్రైవేట్ కేసులు బనాయిం చవలసి వస్తుందని, ఈ సందర్భంగా ఆయన హెచ్చరించారు. రాజ్య హిం సను ప్రేరేపిస్తూ అమాయకులపై అక్రమ కేసులు పెడుతూ ప్రజల కో సం పని చేసే టీడీపీ శ్రేణులపై జగన్ ప్రభుత్వం సాగిస్తున్న దమనకాం డకు స్వస్తి పలికే రోజు త్వరలోనే ఉందని నరసింహ యాదవ్ హెచ్చరించారు.

## శ్రీ కృష్ణాష్టమి శుభ సందర్భంగా మణి యాదవ్ దాతృత్వం

- అరిగిలవారిపల్లెలో సొంత నిధులతో 300 కుటుంబాలకు చీర సారే పంపిణీ



చంద్రగిరి, సెప్టెంబర్ 6, మనం న్యూస్: చంద్రగిరి మం డలం పనపాకం పంచాయతీ అరిగిలవారిపల్లెలో నిర్వహిస్తున్న శ్రీ కృష్ణాష్టమి వేడుకలలో భాగంగా మణి యాదవ్,రమాదేవిలు తమ సొంత నిధులతో 300 మంది దంపతులకు చీర సారే, పం చ టూవలు అందజేశారు. గత సంవత్సరం కూడా ఇలాగే గ్రా మంలోని కుటుంబాలన్నింటికీ అందజేశారు.సందర్భంగా మణి యాదవ్ మాట్లాడుతూ శ్రీ కృష్ణాష్టమి వేడుకలను పురస్కరించు కొని తమ గ్రామంలోని అన్ని కుటుంబాలలోని దంపతులకు చీ ర, సారే, పంచ, టూవాలు,తన వంతు సహాయముగా అందిం చాలని అనుకున్నానన్నారు.అందులో భాగంగా గ్రామంలోని అ న్ని కుటుంబాలను శ్రీకృష్ణ భజన మందిరం వద్ద ఘనంగా స న్మానించి చీర,సారే,పంచ,టూవాలు ను దాతృత్వంగా అందించా మన్నారు. శ్రీకృష్ణాష్టమి వేడుకలు మా గ్రామంలో6 వతేది నుం చి18 వతేది వరకు 13 రోజులపాటు ఘనంగా నిర్వహిస్తామన్నా రు. వేడుకలలో భాగంగా మా గ్రామంలోకి వచ్చిన అతిధులను ఘనంగా సత్కరించి వారికి శ్రీకృష్ణ చిత్రపటాన్ని కూడా అందిస్తా నని మణియాదవ్అన్నారు. భగవంతుడికి సేవ చేస్తే తనకు ఏదో ఒక రూపంలో మంచి జరుగుతుందనే ఇలాంటి కార్యక్రమాలు చేస్తున్నానన్నారు. ఆ మేరకు తన వంతు సహాయముగా గ్రా మంలోని ప్రతి కుటుంబానికి ఇంటికి వెళ్లి మహిళా సంఘాల ద్వారా పంపిణీ చేస్తున్నామన్నారు.శ్రీ కృష్ణాష్టమి వేడుకలును ది గ్విజయం చేసేందుకు నాకు సహరించిన గ్రామంలోని యూత్ కు, పెద్దలకు, మహిళలకు,పేరుపేరునా కృతజ్ఞతలు తెలుపుతు న్నానన్నాను. దైవసంకల్పంతోనే ఎంత పెద్ద కార్యక్రమాన్ని భు జాన వేసుకున్నానని మణి యాదవ్ అన్నారు.ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ వెంకటరత్నం,పానేటి చెంగల్రాయులు,కసాగోపాల్, జవ్వాజి గంగాధరం,గేనే నాగభూషణం,మునీంద్రబాబు, ము నేంద్ర, చెంగల్రాయులు,డి.మోహనమ్మ ,పానేటిరాధ,బొజ్జా ము నిలక్ష్మి, అన్నపూర్ణ, మునిరాజమ్మ,స్వాతి,రేణుక, పాల్గొన్నారు.

## యువగళంలో వైసీపీ నాయకుల గుండాయిజం

కదిరి, సెప్టెంబర్ 6, మనంన్యూస్ : తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ ప్రజా సమస్యలను తెలుసుకోవడానికి చేస్తున్న యువ గళం పాదయాత్ర మంగళ వారం పశ్చిమగోదావరి జిల్లా భీమవరంలో వైసిపి గుండాలు కవ్వింపు చర్యలకు పాల్పడి రాళ్లు కత్తులు గాజు సీసాలు విసరటం వాళ్ల గుండాఇజానికి నిదర్శ నమని తెలుగుదేశం పార్టీ జిల్లా అధికార ప్రతినిధి వల్లెపు సోమశేఖర్ పేర్కొన్నారు. బుధ వారం కదిరి పట్టణంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.గుండాయిజం దౌర్జన్యాలు చేస్తు నా వైసిపి నాయకులు కార్యకర్తలు పైన కేసు లు నమోదు చేయకుం డా యువగళం వాలెంటరులపై పోలీసులు అక్రమ కేసు లు పెట్టి అరె స్టు చేయడం పిరికిపంద చర్య అన్నారు. మొన్నటికి మొన్న ఉమ్మ డి చిత్తూరు జిల్లా అంగళ్లు. పుంగనూర్లో చంద్రబాబు నాయుడు బస్సు యాత్రలో కూడా వందలాదిమంది తెలుగు దేశం పార్టీ నాయకుల పైన కార్యకర్తల పైన అక్రమ కేసులు నమోదు చేసి కార్యకర్తలను భయభ్రాంతులను గురిచేస్తున్నారు. కొంతమంది పోలీసు అధికారు లు వైసిపి పార్టీ నాయకులకు చట్టాలను వారికి చుట్టాలుగా మార్చేశా రని అన్నారు. ఇప్ప టికైనా పులుసు అధికారులు నీతి నిజాయితీగా పోలీసు వారు విధులు నిర్వర్తించాలని కోరారు. ముఖ్యమంత్రి వైఎస్ జగ న్మోహన్ రెడ్డి లోకేష్ పాదయాత్ర. చంద్రబాబు బస్సు యాత్రలో ప్రజలు లక్షల మంది పాల్గొని గణ స్వాగతం పలుకుతు నారు. ఎన్నికలు ఎప్పుడు జరిగినా వైసిపి పార్టీకి బు ద్ధి చెప్పడానికి ప్రజలు సిద్ధంగా ఉన్నారని అన్నారు. తెలుగుదేశం పార్టీ జాతీ య అధ్యక్షులు నారా చంద్ర బాబు నాయుడు మహిళల కోసం ప్రవేశపెడుతు న్న మహాశక్తి పథకం ద్వారా మహిళలు అభివద్ధి సంక్షేమం కోసం పాటుపడేది తె లుగుదేశం పార్టీ అని తెలిపారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి తన కుమార్తె చూడ్డానికి లండన్ వెళ్లారు.. ప్రజల సొమ్ము కోట్లా ది రూపాయలు ఖర్చు పెట్టకుండా సొంత సొంత డబ్బులు ఉపయో గించుకోవాలని ఆయన సూ చించారు. ఇప్పటికైనా ప్రభుత్వం కళ్ళు తెరిచి ప్రతిపక్ష పార్టీ యాత్రలకు పోలీ సులు భద్రత కల్పించాలని ఆ యన కోరారు. తెలుగుదేశం పార్టీ నాయకులు పైన కార్యకర్తల పైన వాలంటీర్లపైన నమోదు చేసిన అక్రమ కేసులు ప్రభుత్వం ఉపసంహ రించుకోవాలని ఆయన డిమాండ్ చేశారు.

## చలో తిరుపతి జయప్రదం చేద్దాం



కర్నూలు, సెప్టెంబర్ 06, మనం న్యూస్ : భారత కమ్యూనిస్టు పార్టీ కర్నూల్ నగర సమితి స్థాయి సమావేశం జరిగింది ఈ సమావేశంలో నగర కార్యవర్గ సభ్యులు కామ్రేడ్‌బీసన్న అధ్యక్షతన సమావేశం జరిగింది.ఈ సమావేశానికి ముఖ్య అతిథులు హాజరైన నగర కార్యదర్శి రామకష్ణారెడ్డి మాట్లాడుతూ ఈనెల ఎనిమిదో తేదీ చలో తిరుపతి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని వందలాదిమంది కార్యకర్తలు పాల్గొనాలని ఆ సభ ప్రధాన ఉద్దేశం దేశాన్ని కాపాడుకుందాం రాష్ట్రాన్ని రక్షించుకుందాం అన్న నినాదంతో జరుగుతున్న ఈ సభకు 26 జిల్లాల నుండి లక్షమంది హాజరవుతున్నారు అందులో భాగంగా మన నగరం నుండి అధిక సంఖ్యలో పాల్గొని ఈ సభను జయప్రద చేయాలని ఈ సభకు ముఖ్య అతిథులుగా జాతీయ ప్రధాన కార్యదర్శి కామ్రేడ్. డీ.రాజ,మరో ముఖ్య అతిథి డాక్టర్ కే నారాయణ సిపిఐ రాష్ట్ర కార్యదర్శి మాజీ ఎమ్మెల్యే కామ్రేడ్ కే. రామకష్ణ ముఖ్య అతిథులుగా పాల్గొంటున్నారు కావున అధిక సంఖ్యలో పాల్గొనాలని విజ్ఞప్తి చేశారు ఈ సమావేశంలో సిపిఐ నగర నాయకులు చంద్రశేఖర్ మహేష్ నాగరాజు కజా హుసేని శ్రీనివాసరావు రామాంజి మహిళా నాయకురాలు అని నాభి రేణుక నగేష్ అమ్మ.

## ఘనంగా రజక ఉపాధ్యాయులకు సత్కారం

- రజక విద్యా సేవాసమితి..



కర్నూలు, సెప్టెంబర్ 06, మనం న్యూస్ : కర్నూలు రజకవిద్యా సేవాసమితి ఆధ్వర్యంలో జాతీయ ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా రజక కులానికి చెందిన ప్రభుత్వ,ప్రయివేట్. విద్యాసంస్థల్లో టీచర్‌గా విధులు నిర్వహిస్తున్న వారికి సత్కార కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. రజక విద్యా సేవ సమితి అధ్యక్షులు సీపీ వెంకటేష్, అధ్యక్షతన నిర్వహించిన ఈ కార్యక్రమంలో విశిష్ట సేవలు అందించిన పదహేను మంది ఉపాధ్యాయులకు రజక విద్యా సేవ సమితి ఉపాధ్యాయ దినోత్సవ పురస్కారాలను శాలువా, జ్ఞాపిక, అందజేసి ఘనంగా సత్కరించారు. ముందుగా జ్యోతి ప్రజ్వలన చేసి సర్వేపల్లి రాధాకష్ణ పటానికి పూల మాలతో నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో రజక విద్యా సేవాసమితి గౌరవ సలహాదారులు ఎం నాగన్నలు ముఖ్య అతిథిగా పాల్గొని టీచర్‌లకు సన్మానం చేశారు. ఈ సందర్భంగా అధ్యక్షులు సీపీ వెంకటేష్ మాట్లాడుతూ సర్వేపల్లి రాధాకష్ణ జీవిత విశేషాలను, ఉపాధ్యాయ వత్తి గొప్పతనాన్ని వివరించారు. దేశ భవిష్యత్తు ఉపాధ్యాయుల చేతిలో ఉన్నదని,విద్యార్థులను ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దితే దేశ భవిష్యత్తు ఉన్నతంగా ఉంటుంది అన్నారు..ఈ కార్యక్రమంలో రజక విద్య సేవా సమితి జిల్లా ప్రధాన కార్యదర్శి మద్దూరు వెంకటే్, విద్యా సేవ సమితి రాష్ట్ర నాయకులు లింగమయ్య, జగదీష్, రజక సంఘం ఐక్య వేదిక రాష్ట్ర ఉపాధ్యక్షులు వానాగరాజు, జిల్లా అధ్యక్షులు గోల్డ్ మేన్ శ్రీను, నాయకులు నాగటూరు వెంకటేష్, ఎల్ఐసి మద్దిలేటి,రజకఅధ్యాపకులు సి యల్లన్న, పి హైమావతి, డి వేణుగోపాల, నాగలక్ష్మి,మంజునాథ్. బి వెంకటేశ్వరమ్మ, సి. రంగడు. సి గోపాల్. సి నరసింహులు, శివప్రసాద్, సిజి మోహన్, సి. శ్రీనివాసులు. లింగస్వామి. శ్రీరామ్, ఎం. యెల్లన్న, సుంకన్న. కళావతి, కృష్ణవేణి సునీత జయలక్ష్మి. జి అరుణ,రామ్ మద్దిలేటి గోవిందమ్మా తదితరులు పాల్గొన్నారు.

## భారత్ జోడో పాదయాత్ర

కర్నూలు సెప్టెంబర్ 06మనం న్యూస్ : అఖిల భారత కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు మల్లికార్జున ఖర్గే ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ కమి, అధ్యక్షులు గిడుగు రుద్రరాజు ఆదేశాల మేరకు గురువారం సాయం కాలం 4 గంటలకు భారత్ జోడో పాదయాత్ర మరియు భారత్ జోడో సమ్మేళనం కార్యక్రమం జరుగును. ఈ కార్యక్రమమునకు ముఖ్య అతిథులుగా ఏఐసిసి కార్యదర్శి సిడి మయప్పన్ కార్యక్రమ పర్యవేక్షకులుగా ఎన్ఎస్ యుఐ రాష్ట్ర అధ్యక్షులు ఎం నాగ మధు యాదవ్ విచ్చేయుదురు. ఈ కార్యక్రమము జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు ఎం సుధాకర్ బాబు అధ్యక్షతన జరుగును. రాహుల్ గాంధీ విజయవంతంగా సంచలనం సష్టించిన భారత్ జోడో యాత్ర మొదలుపెట్టిన 2022 సెప్టెంబరు 7వ తేదీ రోజును స్ఫూర్తిగా తీసుకొని గురువారం సాయంత్రం 4 గంటలకు భారత్ జోడో స్ఫూర్తి యాత్ర కర్నూలు జిల్లా కాంగ్రెస్ కార్యాలయం నుండి బయలుదేరి నెహ్రూ రోడ్డు, చౌక్ బజార్, గడియారం హాస్పిటల్, పెద్ద మార్కెట్, పాత బస్టాండ్ అంబేద్కర్ సర్కిల్ వరకు చేరుకొని అక్కడ మీటింగ్ జరుగును.కనుక ఈ కార్యక్రమమునకు జిల్లా నందలి నియోజకవర్గ ఇన్చార్జీలు, నియోజకవర్గాల కోఆర్డినేటర్లు, డిసిసి కార్యవర్గ సభ్యులు, పార్టీ అనుబంధ సంస్థలయిన కర్నూలు సిటీ కాంగ్రెస్, జిల్లా మహిళా కాంగ్రెస్, ఐ ఎన్ టి యు సి, ఎన్ ఎస్ యు ఐ, బిసి, ఓబిసి, ఎస్సి, ఎస్టి, మైనారిటీ సెల్, లీగల్ సెల్, డాక్టర్ సెల్, కిసాన్ సెల్, సేవాదళ్ అధ్యక్షులు బ్లాక్ కాంగ్రెస్ మండల కాంగ్రెస్ అధ్యక్షులు, నగర కాంగ్రెస్ కమిటీ సభ్యులు తప్పకుండా హాజరు కావలసిందిగా కోరుచున్నాము.

## మానవసేవే మాధవసేవ

హొళగుంద, సెప్టెంబర్ 06,మనం న్యూస్:శగుంద మండల కేంద్రంలో అనాధ,వద్ధ మహిళలకు, వికలాంగులకు,వద్ధులకు వారి అవసరాల కొరకు యువకులు అండగా నిలుస్తున్నారు. స్వామి వివేకానంద ట్రస్ట్ ఆదోని,భారత్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిరంతరాయంగా 20వ నెల నిత్యవసర సరుకులు అందజేశారు. అదే విధంగా సాయి సేవా సమితి సభ్యుల ఆధ్వర్యంలో వద్ధులకు, వికలాంగులకు నూతన దుస్తులతో పాటు దర్జీ చార్జీలను అందజేశారు. యువకులు చేస్తున్న సేవలను గుర్తించి పలువురు ప్రశంసిస్తున్నారు.

# 5 సంవత్సరాలలోపు పిల్లలకు వ్యాధి నిరోధక టీకాలు వేసేలా చర్యలు తీసుకోండి

- జిల్లా ఇంఛార్జి కలెక్టర్ నారపురెడ్డి మౌర్య







కర్నూలు, సెప్టెంబర్ 06, మనం న్యూస్: సంవత్సరముల లోపు పిల్లలకు వ్యాధి నిరోధక టీకాలు తప్పక వేసేలా చర్యలు తీసుకోవాలని జిల్లా ఇంఛార్జి కలెక్టర్ నారపురెడ్డి మౌర్య వైద్య ఆరోగ్యశాఖ అధికారులను ఆదేశించారు.బుధవారం కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాలులో జిల్లా టాస్క్ ఫోర్స్ కమిటీ ఇంటెన్సిఫైడ్ మిషన్ ఇంద్రధనస్సు 5.0 కార్యక్రమాన్ని వైద్య, ఆరోగ్య శాఖ సిబ్బందితో ఇంఛార్జి కలెక్టర్ నారపురెడ్డి మౌర్య సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా ఇంఛార్జి కలెక్టర్ మాట్లాడుతూ వ్యాధి నిరోధక టీకాలు వేసుకోని 0-5 సంవత్సరముల లోపల పిల్లలను , గర్భిణీలను గుర్తించి వ్యాధి నిరోధక టీకాలు వేయించడమే జాతీయ ''ఆరోగ్య మిషన్'' ఇంద్రధనస్సు 5.0 కార్యక్రమం యొక్క ముఖ్య లక్ష్యం అని ఇంఛార్జి కలెక్టర్ పేర్కొన్నారు. ఆగస్టు 7 నుంచి 12 వరకు మొదటి విడతలో ఉదత మిషన్ ఇంద్రధనస్సు కార్యక్రమంలో భాగంగా రొటీన్ వ్యాధి నిరోధక టీకా కార్యక్రమాలు నిర్వహించామని.రెండో విడతగా, సెప్టెంబర్ 11 నుంచి 16 వరకు,మూడో విడతగాఅక్టోబర్ 9 నుంచి 14 వరకు మొత్తము మూడు విడతలో ఉదత మిషన్ ఇంద్రధనస్సు కార్యక్రమంలో భాగంగా రొటీన్ వ్యాధి నిరోధక టీకా కార్యక్రమాలు నిర్వహిస్తామన్నారు.సంబంధిత శాఖల అధికారులు అందరూ సమన్వయంతో పనిచేసి 0-2 సంవత్సరంలో టీకాలు వేసుకోకుండా వున్న పిల్లలకు,0-5 సంవత్సరంలోపల ఎం.ఆర్1, ఎంఆర్, డీపీటీ బూస్టర్ వేసుకొని పిల్లలకు వ్యాధి నిరోధక టీకాలు వేయించి 2023 కి మీజిల్స్, రుబెల్లా లేని జిల్లా, రాష్ట్రం గా తీర్చి దిద్దాలనే లక్ష్యంగా పని చేయాలని ఇంఛార్జి కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డిఎమ్ హేచ్ ఓ డాక్టర్ రామ గిడ్డయ్య, జిల్లా ఇమ్యూనైజేషన్ అధికారి ప్రవీణ్ కుమార్, జిల్లా ఆరోగ్యశ్రీ కోఆర్డినేటర్ డాక్టర్ ఎం. భాస్కర్ రెడ్డి, ఐసిడిఎస్ ఇన్చార్జి పిడి వెంకట లక్ష్మమ్మ,సర్వజన ప్రభుత్వ వైద్యశాల డిసిహెచ్ఎస్ డాక్టర్ శ్రీనివాసరావు, డెమో ప్రమీల దేవి,తదితరులు పాల్గొన్నారు.

## జగనన్న ఆరోగ్య సురక్ష పథకం సెప్టెంబర్ 30 నుండి ప్రారంభం

- రాష్ట్రంలో ప్రతి ఒక్కరు సంపూర్ణ ఆరోగ్యం తో ఉండాలి
- స్పెషల్ చీఫ్ సెక్రటరీ పూనం మాల కొండయ్య





కర్నూలు సెప్టెంబర్ 06, మనంన్యూస్ : ''జగనన్న ఆరోగ్య సురక్ష '' పథకంను రాష్ట్ర ప్రభుత్వం సెప్టెంబర్ నెల 30 వ తారీకు నుండి ప్రారంభించనుంది. అందుకుగాను ఈ సందర్భంగా పూనం మాలకొండయ్య, స్పెషల్ చీఫ్ సెక్రటరీ సీ.ఎం. ఆఫీస్ మరియు ఆరోగ్యశాఖ స్పెషల్ చీఫ్ సెక్రెటరీ కష్ణబాబు జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. బుధవారం ఉదయం స్పెషల్ చీఫ్ సెక్రెటరీ పూనమ్ మాలకొండయ్య సి.ఎం.ఆఫీస్ మరియు ఆరోగ్య శాఖ స్పెషల్ చీఫ్ సెక్రెటరీ కష్ణబాబు అన్ని జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ సమావేశము నిర్వహించినారు. రాష్ట్రంలో ప్రతి ఒక్కరూ సంపూర్ణ ఆరోగ్యంతో ఉండాలని ముఖ్యమంత్రి శ్రీ వై.యస్.జగన్మోహన్ రెడ్డి ఆకాంక్ష మేరకు ప్రతి గ్రామ సచివాలయం వారీగా '' జగనన్న ఆరోగ్య సురక్ష '' పథకం అమలుకు చేయవలసిన పనులు, శిక్షణ, ఏర్పాట్లు మరియు వివిధ అంశాలపై జిల్లా కలెక్టర్లకు వివరించారు. వారి నుండి సలహాలు స్వీకరించినారు మరియు వారికి ఉన్న సందేహాలను నివత్తి చేశారు. మొదట గ్రామ వార్డు సచివాలయాల వాలంటీర్ / ఏ.ఎన్.ఎం.లు గ్రామంలో ఒక సగం వాలంటీరు మిగిలిన సగం గ్రామం ఏ.ఎన్.ఎం. సెప్టెంబర్ 15 తారీఖు నుండి ఇంటింటికి తిరిగి ఇంట్లో ఉన్న పిల్లలు, వద్ధులు, గర్భిణీ స్త్రీలు, బాలింతలు మొదలగు వారి అనారోగ్య సమస్యలను గుర్తించి వారికి కావలసిన వైద్య సదుపాయాల వివరాలు సేకరించి వాటిని ఒక ప్రత్యేకమైన యాప్ లో 15 రోజుల లోపు అప్లోడ్ చేయవలసి ఉంటుంది. ఆ గ్రామానికి '' జగనన్న ఆరోగ్య సురక్ష '' టీం ఎపుడు వస్తారు అన్న విషయం వారికి తెలియజేసి వారిని ఆ రోజు శిబిరం దగ్గరకు తీసుకొని వెళ్ళవలసి ఉంటుంది. గ్రామంలోని పాఠశాలలో ఉన్న విద్యార్థులకు తల నుండి మొదలుకొని పాదం వరకు దేహంలో ఉన్న సమస్యలు మరియు కంటి సమస్యలను ఏ.ఎన్.ఎం. మరియు ఉపాధ్యాయులు గుర్తించి ఆ సమాచారం కూడా యాప్ లో అప్లోడ్ చేయవలసి ఉంటుంది. క్యాంప్ సమయంలో కంటి చూపు సరిగా లేని విద్యార్థులను పరీక్షించి కావలసిన కళ్ల అద్దాలు కూడా ఇవ్వడం జరుగుతుంది అని తెలిపారు.మండలంలోని గ్రామాలలో జరిగే '' జగనన్న ఆరోగ్య సురక్ష '' పథకం అమలుకు మండలం అభివద్ధి అధికారి మరియు మండల తాహ్సిల్దార్‌లు పూర్తి బాధ్యత వహించాలని ఆదేశించినారు. మండలాన్ని రెండు భాగాలుగా చేసుకొని తాహసిల్దారు మరియు ఎం.డి.ఓ. క్యాంప్‌కు కావలసిన ఏర్పాట్లు అనగా కార్యక్రమానికి గ్రామములోని పంచాయతీ ఆఫీసు, స్కూలు బిల్డింగు, హెల్త్ క్లినిక్ నందు ప్రజలకు దగ్గరలో అనుకూలంగా ఉన్న ప్రదేశాన్ని నిర్ణయం చేసుకొని కావలసిన అన్ని సదుపాయాలు ఏర్పాట్లు చేయాలని మరియు మానిటర్ చేయాలని ఆదేశించినారు.ఈ కార్యక్రమం 45 రోజులపాటు నిర్వహించడం జరుగుతుందని అందుకుగాను ఎన్. ఎస్. ఎస్, ఎన్జీవో, రెడ్ క్రాస్ సభ్యుల సేవలు వినియోగించుకోవాలని వారి సేవలను గుర్తిస్తూ ప్రభుత్వం వారికి సేవ అభినందన పత్రం అందజేస్తుందని తెలిపారు. ప్రతి క్యాంపుకు ఇద్దరు డాక్టర్లు ( ఒకరు గైనకాలజిస్ట్ ఒకరు జనరల్ ఫిజీషియన్ ), ఒక స్పెషలిస్ట్ డాక్టర్ అందుబాటులో ఉండే విధంగాను, హెల్త్ సెంటర్లో ఇద్దరు డాక్టర్లు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్లను ఆదేశించినారు. క్యాంప్ సమయంలో డాక్టర్ల ఏర్పాట్లలో ఏమైనా సమస్యలు ఉంటే ముఖ్యమంత్రి కార్యాలయానికి తెలపాలని కోరారు. క్యాంప్ కు కావలసిన మందులు మరియు సంబంధిత కిట్లు అన్ని ప్రభుత్వం ఏర్పాటు చేస్తుంది అని తెలిపారు.గ్రామాల్లో జరిగిన విధంగా '' జగనన్న ఆరోగ్య సురక్ష '' పథకం పట్టణ మరియు మున్సిపాలిటీలలో కూడా జరపాలని అందుకు కావలసిన చర్యలు తీసుకోవాలని కలెక్టర్లను ఆదేశించినారు. పై ఏర్పాట్లు కొరకు కలెక్టర్లు సంబంధిత అధి కారులతో సమీక్షించుకొని సెప్టెంబర్ 30 వ తారీకు మొదలుకానున్న '' జగనన్న ఆరోగ్య సురక్ష '' పథకం అమలుకు అన్ని చర్యలు తీసుకోవాలని ఆదేశించినారు.కర్నూలు వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి ఇన్చార్జి కలెక్టర్ నారపు రెడ్డి మౌర్య, డి .ఎం,హెచ్. ఓ. రామ గిడ్డయ్య, నాగరాజు నాయుడు డి.పి.ఓ., సోషల్ వెల్ఫేర్ డీ.డీ..శ్రీనివాసులు, వెంకటలక్ష్మి బీ.సీ వెల్ఫేర్ డీ.డీ.,ఆరోగ్యశ్రీ కోఆర్డినేటర్ సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## గాజులదిన్నె ప్రాజెక్టులో నీటిని నిల్వ చేయండి

- అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేసిన కోట్ల





గోనెగండ్ల: సెప్టెంబర్ 06, (మనం న్యూస్): గాజులదిన్నె ప్రాజెక్టు ను టీడీపీ జాతీయ ఉపాధ్యక్షులు మాజీ కేంద్రమంత్రి వర్యులు కోట్ల జయ సూర్య ప్రకాష్ రెడ్డి బుధవారం నాడు పరిశీలించారు.ఈ సందర్భంగా కోట్ల జయ సూర్య ప్రకాష్ రెడ్డి మాట్లాడుతూ గాజుల దిన్నె ప్రాజెక్టు నిర్మాణం పనులకు రాష్ట్ర ప్రభుత్వం 50కోట్లు నిధులు మంజూరు చేశారని ఈ పనులు నాశిరకం గా చేస్తున్నారని తెలిపారు. గాజులదిన్నె ప్రాజెక్టు లో నీటి నిల్వ దాదాపు 2టిఎంసీలు నీరు ఉంటే ప్రాజెక్టు పనులు జరుగుతుండటంతో ప్రాజెక్టులో ఉన్న నీరు హంద్రీకి వదలడం సరి కాదు అని వర్షాకాలం పూర్తి కావచ్చిందని ఉన్న నీటిని వదిలితే తరువాత రైతులకు సాగు నీరు, ప్రజలకు త్రాగునీరు ఇబ్బందులు వస్తాయని దీనికి ఎవరు బాధ్యత వహిస్తారని అధికారులపై కోట్ల జయ సూర్య ప్రకాష్ రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు.ఆధికారులు కోట్లతో మాట్లాడుతూ వారం రోజుల్లో గేట్లు పనులు పూర్తి చేసి వర్షపు నీటిని నిల్వ చేస్తామని తెలిపారు.అనంతరం కోట్ల విలేఖరులతో మాట్లాడుతూ వేదావతి,గుండ్రేవుల,ఎల్ ఎల్ సి పనులను పక్కకు పెట్టి ఈ వైసీపీ ప్రభుత్వం రైతులను మోసం చేస్తుందన్నారు. ఏదో గొప్ప చెప్పుకోవడానికి గాజులదిన్నె ప్రాజెక్టు ఎత్తు పెంచుతున్నట్లు చూపించడానికి పనులు చేస్తూ రైతులను మోసం చేస్తున్నారన్నారు. చంద్రబాబు నాయుడుకి ఐటి నోటీసులు పంపించి ఎన్నికల స్టంటు చేస్తున్నాడని అది పాత కేసు అని స్టంట్లు చేయడంలో జగన్ అరితేరాడని దౌర్జన్యంతో బెదిరింపులతో బెదిరించాలని చూస్తున్నాడని ఏ ఒక్క తెలుగుదేశం పార్టీ కార్యకర్త కూడా భయపడటం లేదని జెమిలి ఎన్నికలు ఎప్పుడు వచ్చిన టిడిపి పార్టీ సిద్ధంగా ఉందని గెలుపు టీడీపీదే అని ధీమా వ్యక్తం చేశారు. ఈకార్యక్రమంలో టీడీపీ నాయకులు పరమేశ్వర రెడ్డి,మధుసూదన్ రెడ్డి, కేఇ రాంబాబు గౌడ్,సీబి లత, సర్పంచ్ భాగ్య రత్న, సర్పంచ్ అలువాల భాషా, ఎన్‌వి.బాబు నాయుడు,దరగల మాబు,కౌలుట్లయ్య నాయుడు, చెన్నల రాయుడు, రంగూన్ భాషా, గంజిహళ్లి పెద్ద లక్షన్న,యూనుస్, గంజిహళ్లి సుధాకర్, అక్బర్, అలువాల లక్షన్న,బోడెన్న, పాల్గొన్నారు.

# చేతగాని సీఎం మాకొద్దు



ఆదోని సెప్టెంబర్ 06, మనం న్యూస్: వైసీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి నాలుగున్నర సంవత్సరాలు అయినప్పటికీ ప్రజలు ఎదుర్కొంటున్న కనీస అవసరాలు తీర్చలేని స్థితిలో వైసిపి పాలన సాగుతుందని, చేతగాని సీఎం మాకొద్దు అంటూ నియోజకవర్గ టిడిపి మాజీ ఇంచార్జి గుడిసి కృష్ణమ్మ అన్నారు.బుధవారం మండిగిరి కాలనీలలో పర్యటిస్తూ బాబు షురిటి భవిష్యత్తు గ్యారెంటీ అనే ప్రోగ్రాం నిర్వహించి ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు.మినీ మేనిఫెస్టోలో మహిళలకు మహాశక్తి పథకాలను వివరించారు. అమరావతి ఇంటర్నేషనల్ పాఠశాల కాలనీలో 15 రోజులకు ఒకసారి తాగునీరు విడుదల చేస్తున్నారని కానీ మహిళలు ఆమె దష్టికి తీసుకువచ్చారు. కాలనీలో రోడ్లు వేయక నిల్వ ఉన్న మురికి నీటిలో నడవాల్సిన దుస్థితి నెలకొందని ఆమెకు వివరించారు. ఈ సందర్భంగా గుడిసె కష్ణమ్మ మాట్లాడుతూ పట్టణ సరిహద్దులో ఉన్న కాలనీలకు తాగునీటి సమస్య రోజురోజుకు తీవ్రతరమవుతుందని పాలకులు అధికారులు నిమ్మకు నీరెత్తి వ్యవహరించడం దారుణమన్నారు. టిడిపి అధికారంలోకి వచ్చిన వెంటనే కాలనీలలో నెలకొన్న సమస్యలను పరిష్కరిస్తూ తాగునీటి ఎద్దడి లేకుండా ప్రత్యేక ప్రణాళికతో చర్యలు తీసుకోవడం జరుగుతుందని కాలనీ ప్రజలకు భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ మురళి,రాష్ట్ర బీసీ సెల్ ఉపాధ్యక్షులు గుడిసె శ్రీరాములు,తెలుగు యువత జిల్లా నాయకులు గుడిసె రామకృష్ణ, వడ్డేమాన్ గోపాల్, సాదిక్ వలి,గిరి,ఓంకారప్ప, నాగిరెడ్డి,నరసప్ప తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ కష్ణ జన్మాష్టమి సందర్భంగా ప్రత్యేక పూజలు



హొళగుంద, సెప్టెంబర్ 06, మనం న్యూస్: శగుంద మండల పరిధిలోని ముద్దటమాగి గ్రామంలో శ్రీ కష్ణ జన్మాష్టమి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ముద్దటమాగి గ్రామంలో కొత్తగా నిర్మించిన శ్రీకష్ణుని దేవాలయంలో చిత్రపటానికి పూలమాలవేసి ప్రత్యేక పూజలు నిర్వహించారు అలాగే అన్నదాన కార్యక్రమం నిర్వహించారు ఈ పూజ కార్యక్రమంలో యాదవ కుల సంఘం పెద్దలు వెంకటేష్ యాదవ్ ,తిమ్మారెడ్డి యాదవ్ ,గోపాల్ కష్ణ యాదవ్, రాఘవేంద్ర యాదవ్, నాగరాజు, వందలాది మంది భక్తులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## 25 బూత్ నందు భవిష్యత్తుకి గ్యారెంటీ కార్యక్రమం



డోన్, సెప్టెంబర్ 06,(మనం న్యూస్): డోన్ పట్టణంలో 125బూత్ నందు భవిష్యత్తుకి గ్యారంటీ కార్యక్రమం డోన్ పట్టణ టిడిపి అధ్యక్షులు చాటకొండ శ్రీనివాసులు ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమానికి ధర్మవరం మన్నే పెద్ద నాగిరెడ్డి రాష్ట్ర తెలుగుదేశంపార్టీ ఎస్సీ సెల్ అధికార ప్రతినిధి గంధం శ్రీనివాసులు, నంద్యాల జిల్లా టిడిపి బీసీ సెల్ అధ్యక్షులు ప్రజావైద్యశాల బెస్తా మల్లిఖార్జున హాజరయ్యారు.ఈ కార్యక్రమంలో నంద్యాల జిల్లా టిడిపి రైతు కమిటీ కార్యదర్శి జలదుర్గం విష్ణు, గురుస్వామి, సర్దార్ పాష, సింగిల్ విండో డైరెక్టర్ మధుసూదన్ రెడ్డి, డోన్ మండలం టిడిపి బీసీ సెల్ అధ్యక్షులు రామాంజనేయులు, ఆచారి, పార్థు,టిఎన్ఎస్ఎఫ్ సుధ పాల్గొన్నారు.

## ఆత్మహత్యకు పాల్పడ్డ కానిస్టేబుల్



ఆదోని, సెప్టెంబర్ 06, మనం న్యూస్: ఆదోని పట్టణంలో రెండవ పట్టణ పోలీస్ స్టేషన్ పరిధిలో శ్రీనగర్ కాలనీలో నివాసం ఉంటున్న కానిస్టేబుల్ సందీప్ కుమార్ తన బెడ్ రూమ్ లో రాత్రి ఫ్యాన్‌కు ఉరివేసుకొని ఆత్మహత్యకు పాల్పడ్డాడు, టూ టౌన్ సిఐ శ్రీనివాస్ నాయక్ తెలిపిన వివరాల మేరకు చిప్పగిరి మండలం గుమ్మనూరు గ్రామానికి చెందిన సందీప్ వయస్సు (35) 2011 బ్యాచ్‌లో కానిస్టేబుల్‌గా సెలెక్ట్ అయి నాడు గత నాలుగు సంవత్సరాల నుండి ఆదోని డిఎస్పి కార్యాలయంలో కంప్యూటర్ ఆపరేటర్‌గా విధులు నిర్వహిస్తుండేవా డు ఈయనకు భార్య హేమలత కూతురు సహస్ర ఉన్నారు. మతదేహాన్ని చూసి భార్య కుటుంబీకులు కన్నీటి పర్వతమయ్యారు పోస్టుమార్టం నిమిత్తం ఆదోని ప్రభుత్వ ఆసుపత్రికి మతదేహాన్ని తరలించారు అనంతరం పోలీసులు కేసు నమోదు చేసుకుని విచారణ చేపడతామని తెలిపారు

## విద్యుత్ సమస్యకు తక్షణ పరిష్కారం

నందికొట్కూరు టౌన్, సెప్టెంబర్ 06, (మనం న్యూస్): నందికొట్కూరు మున్సిపాలిటీ పరిధిలోని సంగయ్య పేట 8వ వార్డు నందు గత రాత్రి మెయిన్ వైర్ షార్టేజ్ కారణంగా వార్డులో విద్యుత్ అంతరాయం ఏర్పడింది.ఈ సమస్యను వార్డు ఇంచార్జ్ శాలి భాష మున్సిపల్ చైర్మన్ దాసి సుధాకర్ రెడ్డి ద్వారా విద్యుత్ అధికారులకు వివరించిన వెంటనే సమస్యను పరిష్కరించడం జరిగింది.ఈ సందర్భంగా వార్డు లో ఏ సమస్య వచ్చినా తక్షణమే చర్యలు చేపట్టి పరిష్కరిస్తున్న కౌన్సిలర్ యం.కరిష్మా, వార్డు ఇంచార్జ్ శాలిభాష గారికి, కతజ్ఞతలు తెలియజేసిన వార్డు ప్రజలు.ఈ కార్యక్రమంలో షేక్షావలి, అబ్దుల్లా, శాలి ఫైల్వాన్ పాల్గొన్నారు.




## అదే మా కొంపముంచింది: షకీబ్ అల్ హసన్

లాహోర్: చెత్త బ్యాటింగే పాకిస్థాన్ చేతిలో తమ ఘోర పరాజయానికి కారణమని బంగ్లాదేశ్ కెప్టెన్ షకీబ్ అల్ హసన్ అన్నాడు. చెత్త షాట్లతో తమ బ్యాటర్లు వికెట్లు పారేసుకున్నాడని తెలిపాడు. ఆసియాకప్ 2023లో భాగంగా పాకిస్థాన్తో బుధవారం జరిగిన సూపర్-4 మ్యాచ్లో బంగ్లాదేశ్ 7 వికెట్ల తేడాతో ఓటమిపాలైంది. ఈ మ్యాచ్ అనంతరం తమ ఓటమిపై స్పందించిన షకీబ్ అల్ హసన్.. పవర్ ప్లేలోనే 4 వికెట్లు కోల్పోవడం తమ పతనాన్ని శాసించిందన్నాడు. 'ఆరంభంలోనే మేం కీలక వికెట్లు కోల్పోయాం. పాకిస్థాన్ పేసర్లు అసాధారణ ప్రదర్శన కనబర్చారు. చెత్త షాట్లతో మా బ్యాటర్లు వికెట్లు పారేసుకున్నారు. పవర్ ప్లేలోనే 4 వికెట్లు పోవాల్సిన పిచ్ కాదు ఇది. నాలుగు వికెట్లు కోల్పోయినా అద్భుతమైన భాగస్వామ్యంతో ఇన్నింగ్స్ నిర్మించాం. మరో 7-8 ఓవర్లపాటు మేం బ్యాటింగ్ కొనసాగించాల్సింది. నేను ఔటైన తర్వాత మరో భాగస్వామ్యం నమోదు కాలేదు. బ్యాటింగుకు అనుకూలంగా ఉన్న పిచ్పై చెత్తగా బ్యాటింగ్ చేశాం. తదుపరి మ్యాచ్లో ఈ తప్పిదాలు రిపీట్ కాకుండా చూసుకుంటాం. పాకిస్థాన్ నెంబర్ వన్ టీమ్. వారికి ముగ్గురు వరల్ క్లాస్ పేసర్లు ఉన్నారు.వాళ్లు చెలరేగితే పాకిస్థాన్ బ్యాటర్ల పని మరింత సులవవుతోంది. బ్యాటింగ్లో విఫలమైనా బౌలింగ్ విభాగంలో రాణించాం. మా పేసర్లు కట్టుదిట్టంగా బౌలింగ్ చేశారు. దురదృష్టవశాత్తు బ్యాటర్లు తప్పిదం చేస్తే కానీ వికెట్లు వచ్చే పిచ్ కాదు ఇది. తదుపరి మ్యాచ్లు శ్రీలంకలో జరగనున్నాయి. ఎల్పీఎల్ ఆడిన అనుభవం నాకుంది. ఆ పిచ్లు చాలా నెమ్మదిగా ఉంటాయి. అవి మా జట్టుకు సరిగ్గా సరిపోతాయి. కొలంబోలో మంచి ప్రదర్శన



చేస్తామని ఆశిస్తున్నా. ఈ మ్యాచ్లో ముందుగా బ్యాటింగ్ చేసిన బంగ్లాదేశ్.. 38.4 ఓవర్లలో 193 పరుగులకు కుప్పకూలింది. హ్యారీస్ రాఫ్(4/19), నసీమ్ షా(3/34) బంగ్లా పతనాన్ని శాసించ గా.. షాహిన్ అఫ్రిది, ఫాహీమ్ అష్రఫ్, ఇఫ్తికర్ అహ్మద్ తలో వికెట్ తీసారు. బంగ్లాదేశ్ బ్యాటర్లలో కెప్టెన్ షకీబ్ అల్ హసన్(57 బంతుల్లో 7 ఫోర్లతో 53), వికెట్ కీపర్ ముష్ఫికర్ రహీమ్(87 బంతుల్లో 5 ఫోర్లతో 64) హాఫ్ సెంచరీలతో రాణించగా.. మిగతా బ్యాటర్లు దారుణంగా విఫలమయ్యారు. అనంతరం లక్ష్యచేధనకు దిగిన పాకిస్థాన్ 39.3 ఓవర్లలో 3 వికెట్లకు 194 పరుగులు చేసి గెలుపొందింది. ఇమామ్ ఉల్ హక్(84 బంతుల్లో 5 ఫోర్లు, 4 సిక్సులతో 78), మహమ్మద్ రిజ్వాన్(79 బంతుల్లో 7 ఫోర్లు, సిక్సులతో 63 నాటౌట్) హాఫ్ సెంచరీలతో రాణించారు. బంగ్లాదేశ్ బౌలర్లలో టస్కిన్ అహ్మద్, షోరిఫుల్ ఇస్లామ్, మెహ్దీ హసన్ మీరాజ్ తలో వికెట్ తీసారు.

## క్రికెట్ సంబంధాల్ని పునరుద్దరించాలని పాక్ బోర్డు కోరింది: బీసీసీఐ



వాఘా: బీసీసీఐ అధ్యక్షుడు రోజర్ బిన్నీ, ఉపాధ్యక్షుడు రాజీవ్ శుక్లా.. రెండు రోజుల పాటు పాకిస్థాన్లో పర్యటించారు. ఆ ఇద్దరూ వాఘా బోర్డర్ ద్వారా దేశంలోకి ప్రవేశించారు. పాక్లో పర్యటించడం అద్భుతంగా ఉందని బిన్నీ తెలిపారు. అమృత్సర్లో బోర్డర్ దాటిన తర్వాత ఆయన మీడియా తో మాట్లాడారు. 1984లో పాక్లో టెస్టు మ్యాచ్ ఆడానని, అప్పుడు ఎలా తమకు ఆతిథ్యం లభించిందో, ఇప్పుడు కూడా అలాంటి ఆతిథ్యమే దక్కిం దన్నారు. తమను రాజుల్లా చూసుకున్నారన్నారు. పాకిస్థాన్ క్రికెట్ బోర్డు అధికారులతో పాటు ఇతర పాక్ అధికారుల్ని కూడా కలిసినట్లు రోజర్ బిన్నీ వెల్లడించారు. తమ పర్యటన పట్ల పాక్ క్రికెట్ బోర్డు సంతోషం వ్యక్తం చేసింద న్నారు. బీసీసీఐ ఉపాధ్యక్షుడు రాజీవ్ శుక్లా మాట్లాడుతూ.. రెండు రోజులు పాక్లో పర్యటించామని, ఆ పర్యటన బాగా సాగిందన్నారు. గవర్నర్ తమకు విందును ఏర్పాటు చేసినట్లు చెప్పారు. పాక్ క్రికెట్ బోర్డు ఆతిథ్య బాగుంద న్నారు. రెండు దేశాల మధ్య మళ్లీ క్రికెట్ సంబంధాలను పునరు ద్దరించా లని పాక్ క్రికెట్ బోర్డు కోరిందని, అయితే దానిపై ప్రభుత్వం నిర్ణయం తీసుకుంటుందని శుక్లా తెలిపారు. ప్రభుత్వం ఏం చెబితే తాము అదే చేస్తామని పాక్కు చెప్పినట్లు ఆయన వెల్ల డించారు. తమ పర్యటన కేవలం క్రికెట్ కోసమే అని, దీంట్లో ఎటువంటి రాజకీయ ఎజెండా లేదన్నారు.

## ఆసియా కప్‌లో బంగ్లాదేశ్‌పై పాకిస్థాన్ భారీ విజయం

ఆసియాకప్-2023లో పాకిస్థాన్ మరోసారి దూకుడు ప్రదర్శించారు. బంగ్లాదేశ్తో జరిగిన మ్యాచ్లో పేసర్లతో పాటు బ్యాటర్లు కూడా చెలరేగడంతో 7 వికెట్ల తేడాతో సునాయసంగా గెలుపొందారు. బంగ్లాదేశ్ నిర్దేశించిన 194 పరుగుల లక్ష్యాన్ని ఇంకా 10 ఓవర్లు మిగిలి ఉండగానే చేధించారు. తొలుత టాస్ గెలిచి బ్యాటింగ్ ఎంచుకున్న బంగ్లాదేశ్కు ఆరంభం నుంచే పాక్ పేసర్లు షాహిన్ అఫ్రిది, నసీం షా, హారస్ రౌఫ్ చుక్కలు చూపించారు. 10 ఓవర్లు ముగిసేసరికి 50 పరుగులు కూడా చేయకుండానే బంగ్లాదేశ్ నాలుగు వికెట్లను కోల్పోయింది. టాపార్డర్ కుప్పకూలిన సమయంలో మిడిలార్డర్ ప్లేయర్లు చెలరేగారు. బంగ్లాదేశ్ క్లిష్ట పరిస్థితుల్లో ఉన్న సమయంలో క్రీజులోకి వచ్చిన షకీబ్ అల్ హసన్ (53), రహీమ్ (64) పాక్ పేసర్లకు ధీటుగా బదులిచ్చారు. ఇద్దరూ చెరో హాఫ్ సెంచరీతో చెలరేగి ఆడారు. ఇద్దరి భాగస్వామ్యంలో జట్టుకు కీలక స్కోర్ అందించారు. కానీ షకీబ్ హాసన్, రహీమ్ ఔటైన తర్వాత బంగ్లాదేశ్ జట్టు మళ్లీ కష్టాల్లో పడింది. ఆ సమయంలో మరింత చెలరేగిన పాక్ పేసర్లు వరుసగా వికెట్లను తీశారు. దీంతో 38.4 ఓవర్ల వద్ద బంగ్లాదేశ్ అన్ని వికెట్లను కోల్పోయింది. హరీస్ రవుఫ్, నసీం షా చెరో మూడు వికెట్లు తీయగా.. అఫ్రిది, ఇఫ్తికర్ అహ్మద్, అష్రఫ్ చెరో వికెట్ తీశారు. బంగ్లాదేశ్ను పాక్ పేసర్లు తమ బౌలింగ్తో కట్టడి చేయగా.. చేజింగ్కు దిగిన పాక్ బ్యాటర్లు కూడా అదే దూకుడు చూపించారు. ఫఖర్ జామాన్ (20), బాబర్ ఆజాం (17) విఫలమైనప్పటికీ.. మామ్ ఉల్ హాక్ (78), మహమ్మద్ రిజ్వాన్ (63) చెలరేగి ఆడారు. ఇద్దరూ చెరో హాఫ్ సెంచరీతో మెరిశారు. రిజ్వాన్ ఔటైన తర్వాత క్రీజులోకి వచ్చిన అఘా సల్మాన్ (12) కూడా ఫర్వాలేదనిపించాడు. ఫలితంగా బంగ్లాదేశ్ నిర్దేశించిన 194 పరుగుల లక్ష్యాన్ని సునాయసంగా చేధించారు.

## 'ఓజి'లో బిగ్ బాస్-7 బ్యూటీ

శుభశ్రీ
రాయగురు తొలిసారిగా తెలుగు చిత్రసీమకి రుద్రవీణ మూవీతో ఎంట్రీ ఇచ్చారు. అలానే అటు కోలీవుడ్ లో డెవిల్ మూవీతో తన సినీ ప్రయాణాన్ని ఆమె ప్రారంభించారు. అనంతరం తెలుగులో కథ వెనుక కథ, అమిగోస్ సినిమాల్లో కూడా నటించి తన ఆకట్టుకునే అందం, అభినయంతో ఆడియన్స్ నుండి మంచి పేరు ఆమె సొంతం చేసుకున్నారు. ఒడిశాలో నటించిన ఈ బ్యూటీ ఇటీవల జరిగిన ఒక ఇంటర్వ్యూలో భాగంగా మాట్లాడుతూ, ప్రస్తుతం పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ హీరోగా సుజీత్ తెరకెక్కిస్తున్న గ్యాంగ్ స్టర్ మూవీ ఓజిలో ఒక ముఖ్యమైన పాత్ర చేస్తున్నట్లు తెలిపారు. అయితే ఆ పాత్ర ఎటువంటిది అనేది మాత్రం ఆమె వెల్లడించలేదు. ఇక తాజాగా స్టార్ మాలో ప్రసారం అవుతున్న బిగ్ బాస్ సీజన్లో పాల్గొంటున్న శుభశ్రీ తప్పకుండా టైటిల్ గెల్చుకుంటాననే ఆశాభవం వ్యక్తం చేసారు. ప్రస్తుతం బిగ్ బాస్ షోలో తన ఆకట్టుకునే ప్రదర్శనతో ముందుకు సాగుతున్న శుభశ్రీ ఆడియన్స్ నుండి ఎంతమేర ఆడియన్స్ మనసు చూరగొంటారో చూడాలి.



## హ్యాపీ మూడ్‌లో రష్మిక..

### ఉత్తమ ఆసియన్ నటి రేసులో నేషనల్ క్రష్

ఛలో సినిమాతో తెలుగు ప్రేక్షకులను పలుకరించింది కన్నడ సోయగం రష్మిక మందన్నా. ఆ తర్వాత గీతగోవిందం సినిమాతో ఫ్యామిలీ ఆడియెన్స్కు దగ్గరైంది. ఇప్పటికే తన క్యూట్ క్యూట్ యాక్టింగ్తో నేషనల్ క్రష్గామారిపోయిన రష్మిక మందన్నా అత్యంత అరుదైన ఛాన్స్ కొట్టే సింది. సెప్టిమియస్ అవార్డ్స్-2023లో ఉత్తమ ఆసియన్ నటిగా నామినేట్ అయింది. ఇప్పటివరకు దక్షిణాది నుంచి ఏ హీరోయిన్కు దక్కని అరుదైన అవకాశం రష్మిక మందన్నా సొంతమైనట్టు టాలీవుడ్ సర్కిల్ సమాచారం. అవార్డ్సులో నామినేట్ అయిన సంతోషాన్ని రష్మిక మందన్నా షేర్ చేసుకుంటూ.. ఇది లవ్లీ సర్ప్రైజ్.. ఇది కేవలం మీ అందరూ నాపై చూపిస్తున్న అభిమానం, ప్రేమవల్లే ధన్య వాదాలు.. అని ట్వీట్ చేసింది. ఈ అవార్డ్స్ ఈవెంట్ నెదర్లాండ్స్లో జరుగనుంది. ఈ రేసులో భారత్ నుంచి రష్మికమందన్నాతోపాటు నమితా లాల్ కూడా ఉంది. ఇప్పటికే పలు అవార్డులు అందుకున్న రష్మిక ఈ సారి కూడా బెస్ట్ ఏసియన్ నటిగా నిలువడం ఖాయమని అంటున్నారు సినీ జనాలు. సుకుమార్-అల్లు అర్జున్ కాంబినేషన్లో తెరకెక్కిన పుష్పలో శ్రీవల్లిగా సూపర్ పాపులారిటీ సంపాదించింది రష్మిక మందన్నా. ప్రస్తుతం సీక్వెల్ షూటింగ్తో బిజీగా ఉంది. హిందీలో అమితాబ్తో కలిసి గుడ్బైలో మెరిసిన రష్మిక ఖాతాలో రణ్బీర్కపూర్తో కలిసి నటిస్తున్న యానిమల్తోపాటు రెయిన్బో సినిమాలున్నాయి.

మనం సినిమా
manamcinema

## సూర్య 43లో ఐశ్వర్యలక్ష్మి.. ఈసారి ఫిక్సయినట్టేనా..?



ప్రస్తుతం కంగువ సినిమాతో బిజీగా ఉన్నాడు కోలీవుడ్ స్టార్ హీరో సూర్య. సూర్య 42గా వస్తున్న ఈ చిత్రానికి శివ దర్శకత్వం వహిస్తున్నాడు. ఇదిలా ఉంటే సూర్య మరోవైపు ఆకాశం నీ హద్దురా (సూరారై పోట్రు) ఫేం సుధాకొంగర డైరెక్షన్లో సూర్య 43 కూడా చేస్తున్నాడని తెలిసిందే. ఈ చిత్రంలో ఫీ మేల్ లీడ్ రోల్లో ఐశ్వర్య లక్ష్మి కనిపించబోతున్నట్టు ఓ వార్త నెట్టింట హల్ చల్ చేస్తోంది. ఐశ్వర్య లక్ష్మి ఓ చిట్చాట్లో మాట్లాడుతూ.. సూరారై పోట్రులో బొమ్మి పాత్రలో నటించాల్సింది. కానీ మధురై తమిళ యాస విషయంలో ఆ సినిమా చేయలేక పోయానంది. దీంతో ఈ సారి సుధా కొంగర చేస్తున్న సూర్య 43లో ఐశ్వర్యలక్ష్మి హీరోయిన్గా దాదాపు ఫైనల్ అయిపోయిందనే వార్తలు ఊపందుకున్నాయి. దీనిపై మేకర్స్ రానున్న రోజుల్లో ఏదైనా అధికారిక ప్రకటన జారీ చేస్తుందేమో చూడాలి మరి. ఇప్పటివరకు చక్కర్లు కొడుతున్న అప్డేట్స్ ప్రకారం సూర్య 43 షూటింగ్ అక్టోబర్లో షురూ కానుంది. సూర్య 43 గ్యాంగ్ స్టర్ డ్రామా నేపథ్యంలో ఉండనుందని సమాచారం. సూర్య ఇక వెట్రిమారన్ విడుతలై పార్ట్ 2 పూర్తి చేసిన తర్వాత వాడివాసల్ షూటింగ్ కూడా మొదలు పెట్టాలని ప్లాన్ చేస్తున్నట్టు ఇన్సైడ్ టాక్. సూర్య తన మేకప్ ఆర్టిస్ట్ సెరినా పుట్టినరోజు వేడుకల్లో పాల్గొన్న వీడియో ఇప్పుడు నెట్టింట హల్ చల్ చేస్తోంది. సూర్య కెరీర్లో స్పెషల్గా నిలిచిన రోలెక్స్ లుక్ డిజైన్ చేసింది సెరినా కావడం విశేషం.

## మామా మశ్చీంద్ర రిలీజ్ డేట్ ఫిక్స్..




టాలీవుడ్ హీరో సుధీర్‌బాబు నటిస్తోన్న చిత్రాల్లో ఒకటి 'మామా మశ్చీంద్ర' . హర్షవర్ధన్ దర్శకత్వం వహిస్తున్న ఈ మూవీ యాక్షన్ డ్రామా నేపథ్యంలో తెరకెక్కుతోంది. ఈ మూవీలో సుధీర్ బాబు మూడు డిఫరెంట్ ఏజ్ గ్రూప్స్ ఉండే గెటప్స్లో కనిపించబోతున్నాడు. ఈ సినిమా విడుదల తేదీపై క్లారిటీ ఇస్తూ.. కొత్త పోస్టర్ విడుదల చేశారు మేకర్స్. ఈ మూవీ అక్టోబర్ 6న గ్రాండ్గా విడుదల కానుంది. డాన్, ఊబకాయం ఉన్న వ్యక్తిలా, డీజేలా.. మూడు పాత్రలకు సంబంధించి లుక్ ఇప్పుడు నెట్టింట వైరల్ అవుతోంది. ఇప్పటికే విడుదల చేసిన గాలుల్లోనా సాంగ్ మ్యూజిక్ లవర్స్ను ఇంప్రెస్ చేస్తోంది. 'మామా మశ్చీంద్ర' చిత్రంలో ఈషా రెబ్బా, మృణాళిని రవి ఫీమేల్ లీడ్ రోల్స్‌లో నటిస్తుండగా.. హర్షవర్ధన్, అలీ రెజా, రాజీవ్ కనకాల, హరితేజ, అజయ్, మిర్చి కిరణ్ ఇతర నటీనటులు కీలక పాత్రల్లో నటిస్తున్నారు. తెలుగు, హిందీ బైలింగ్యువల్ సినిమాగా వస్తున్న ఈ చిత్రాన్ని సృష్టి సెల్యులాయిడ్ సమర్పణలో శ్రీ వెంకటేశ్వర సినిమాస్ ఎల్ఎల్పీ బ్యానర్పై సునీల్ నారంగ్, పీ రామ్ మోహన్ రావు సంయుక్తంగా నిర్మిస్తున్నారు. ఈ చిత్రానికి చేతన్ భరద్వాజ్ సంగీతం అందిస్తున్నాడు. సుధీర్ బాబు ఇందులో బొద్దుగా, యంగ్ స్టైలిష్గా, ఏజ్ బార్ గెటప్లో.. మూడు డిఫరెంట్ షేడ్స్ ఉన్న పాత్రలతో వినోదాన్ని అందించబోతున్నట్టు అర్థమవుతోంది.

Printed and Published by VUPPARI RAMESH KUMAR on behalf of Navatharam Publications Private Limited, Printed at Akshara Printers, Jana chaitanya Colony, Plot No.47, Tiruchanoor Road, Tirupathi (AP), And Published at H.No. 23-3-46, 1st Floor, Katamaraju vari Veedhi, Amaravathi Road, Naidupet, Guntur (District), AP-522002. CHIEF EDITOR: VUPPARI RAMESH KUMAR. RNI Reg No.APTEL/2016/73939. Phone No.040-27819999. E-mail Id: editor@manamnews.com.